జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 255 విశాఖపట్నం | మంగళవారం 01 జూన్ 2021 | 8 పేజీలు | వెల : 5.00

## ఆనందయ్య మందుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

### అనుమతి ఇచ్చిన ఏపీ ప్రభుత్వం
### పీ,ఎల్, ఎఫ్ రకం మందులకు అనుమతి
### కంట్లో చుక్కల మందుకు దక్కని పర్మిషన్
### సీసీఆర్ఏఎస్ నివేదిక ఆధారంగా ప్రభుత్వ నిర్ణయం



అమరావతి,మే 31, ప్రజాపాలన ప్రతినిధి: ఎట్టకేలకు ఆనందయ్య మందుకు అడ్డంకులు తొలగిపోయాయి. కరోనా రోగులకు ఆనందయ్య మందు ఇవ్వవచ్చంటూ ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సీసీఆర్ఏఎస్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

**అనుమతి**

ఆనందయ్య ఇ?చ్చే పీ, ఎల్, ఎఫ్ మందులను రోగులు వాడేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని ఏపీ ప్రభుత్వం తేల్చి చెప్పింది. అయితే కంట్లో వేసే 'కే' రకం మందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. కే మందుకు సంబంధించి విచారణ రిపోర్టు రానందున, ప్రస్తుతం ఈ మందుకు అనుమతి ఇచ్చేందుకు నిరాకరించింది. కంట్లో వేసే చుక్కల మందుకు సంబంధించి నివేదిక రావడానికి మరో రెండు నుంచి మూడు వారాల సమయం పట్టే అవకాశం ఉంది. ఆ నివేదిక పరిశీలించిన అనంతరం కే రకం మందుపై నిర్ణయం తీసుకోనున్నారు.

**వ్యక్తిగత విచక్షణ**

కరోనాకు డాక్టర్లు ఇచ్చిన మందులు వాడుతూనే.. వ్యక్తిగత విచక్షణ (మిగతా 2లో..)

## ఏపీలో జూన్ 10 వరకు కర్ఫ్యూ పొడిగింపు




అమరావతి,మే 31, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో జూన్ 10 వరకు కర్ఫ్యూ పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. కర్ఫ్యూ వేళల్లో ఎలాంటి మార్పులు లేవని ప్రభుత్వం తెలిపింది. ఉదయం 6 గంటల నుంచి మ.12 గంటల వరకు సడలింపు యథాతథంగా కొనసాగుతుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం తన క్యాంపు కార్యాలయంలో కోవిడ్‌పై సమీక్ష చేపట్టారు. ఏపీలో నేటితో కర్ఫ్యూ ఆంక్షలు ముగియడంతో జూన్ 10 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## 14 మెడికల్ కాలేజీల నిర్మాణానికి జగన్ శంకుస్థాపన

- నాడు-నేడు ద్వారా ప్రభుత్వాస్పత్రుల రూపురేఖలు మారుస్తున్నాం
- ప్రతి పార్లమెంట్ పరిధిలోనూ మెడికల్ కాలేజీ ఏర్పాటు
- రెండేళ్లలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా రూ.5,215 కోట్లు చెల్లించాం
- శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి






అమరావతి,మే 31, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 14 వైద్య కళాశాలల నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానం ద్వారా పిడుగురాళ్ల, మచిలీపట్నం, విజయనగరం, అనకాపల్లి, రాజమండ్రి, అమలాపురం, పాలకొల్లు, ఏలూరు, బాపట్ల, మార్కాపురం, మదనపల్లె, పెనుకొండ, నంద్యాల, ఆదోనిలో ఏర్పాటు చేయనున్న కాలేజీలకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ, ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. పేదవారికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలోనూ టీచింగ్ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని, మెడికల్ కాలేజీలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 16 కొత్త మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పులివెందుల, పాడేరులో మెడికల్ కాలేజీల పనులు జరుగుతున్నాయని.. కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు.

**మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రూ.8వేల కోట్లు..**

"మెడికల్ కాలేజీల నిర్మాణాలకు దాదాపు రూ.8వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పేదవారికి మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నాం. పిడుగురాళ్ల, మచిలీపట్నం, విజయనగరం, అనకాపల్లి, రాజమండ్రి, అమలాపురం, పాలకొల్లు, ఏలూరు, బాపట్ల, మార్కాపురం, మదనపల్లి, పెనుకొండ, నంద్యాల, ఆదోని, పాడేరు, పులివెందులలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని" సీఎం తెలిపారు.

**వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో గణనీయమైన మార్పులు..**

"మెడికల్ కాలేజీలతోపాటు 500 పడకల ఆస్పత్రులు కూడా ఏర్పాటు చేస్తున్నాం. అత్యాధునిక వసతులతో వైద్య కళాశాలల నిర్మాణం చేపడుతున్నాం. నాడు-నేడు ద్వారా ప్రభుత్వాస్పత్రుల రూపురేఖలు మారుస్తున్నాం. ఎన్ఏబీహెచ్ అక్రిడేషన్ పొందేలా అడుగులు ముందుకేస్తున్నాం. మూడేళ్లలో రూ.100 కోట్లు పెట్టుబడి పెట్టే ప్రైవేట్ ఆస్పత్రులకు జిల్లా కేంద్రాలు, కార్పొరేషన్లలో 5 ఎకరాల భూమి ఉచితంగా కేటాయిస్తాం. ప్రతి గ్రామంలోనూ వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి మండలానికి రెండు పీహెచ్‌సీలను తీసుకొస్తున్నాం. రూ.246 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నాం. వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో గణనీయమైన మార్పులు చేశాం. 2,436 చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చాం. వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపు చేశామని" సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

**ఆరోగ్యశ్రీ పరిధిలోకి కోవిడ్ వైద్యం..**

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.3వేల నుంచి రూ.10వేలకు పెన్షన్ అందిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. కోవిడ్ వైద్యాన్ని కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చామన్నారు. (మిగతా 2లో..)

## ఎమ్మెల్యే కోరిక నెరవేరుస్తా: ఆనందయ్య

నెల్లూరు, మే 31, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణపట్నంలోని తన ఇంటికి ఆనందయ్య చేరుకున్నారు. ఆనందయ్యని ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇంటి వద్ద వదిలిపెట్టి వెళ్లారు. అనంతరం ఆనందయ్య మీడియాతో మాట్లాడుతూ వనమూలికలు సమకూర్చుకుని, 3 రోజుల్లో మందు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ముందుగా సర్వేపల్లి నియోజకవర్గంలో అందరికీ ఇవ్వాలని ఎమ్మెల్యే అడిగారని, ఆయన కోరికను నెరవేరుస్తామని ఆనందయ్య తెలిపారు. కరోనా మహమ్మారికి విరుగుడుగా ఆనందయ్య ఇస్తున్న మందులకు ఏపీ ప్రభుత్వం ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే.కళ్లలో వేసే డ్రాప్స్ తప్ప మిగితా అన్ని మందులకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. సీసీఆర్ఏఎస్ నివేదిక ప్రకారం ఆనందయ్య ఇచ్చే పి, ఎల్, ఎఫ్ మందులకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కంట్లో వేసే మందుపై ఇంకా నివేదికలు రాలేదని, అవి వచ్చాక ఆ మందుపై నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం చెప్తోంది. అలాగే 'కె' అనే మందును కమిటీ (మిగతా 2లో..)

## ఏపీలో భారీగా తగ్గిన కరోనా కేసులు

అమరావతి, మే 31, ప్రజాపాలన ప్రతినిధి:ఏపీలో కరోనా కేసులు భారీగా తగ్గాయి. గడిచిన 24 గంటల్లో ఏపీలో కొత్తగా 7,943 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ రోజు నమోదయిన కేసులతో కలిపి రాష్ట్రంలో 16,93,085కి కరోనా కేసులు చేరాయి. 24 గంటల్లో కరోనాతో 98 మంది మృతి చెందారు. ఇప్పటివరకు కరోనాతో 10,930 మరణాలు సంభవించాయి. ప్రస్తుతం ఏపీలో 1,53,795 యాక్టివ్ కేసులున్నాయి. ఇప్పటివరకు కరోనా నుంచి 15,28,360 మంది రికవరీ అయ్యారు. 24 గంటల్లో 19,845 మంది రికవరీ అయ్యారు. ఏపీలో 24 గంటల్లో 83,461 టెస్టుల నిర్వహించారు. కొత్తగా చిత్తూరు జిల్లాలో 15 మంది, పశ్చిమగోదావరి జిల్లాలో 12 మంది మృతి కరోనాతో మృతి చెందారు. ప్రకాశం జిల్లాలో 10, అనంతపురం జిల్లాలో 9 మంది మృతి చెందారు. తూర్పుగోదావరి జిల్లా, విశాఖ జిల్లాల్లో 8 మంది చొప్పున మృతి చెందారు. శ్రీకాకుళం జిల్లాలో ఏడుగురు మృతి చెందారు. కృష్ణ, కర్నూలు, విజయనగరం జిల్లాల్లో ఆరుగురు చొప్పున మృతి చెందారు. గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో నలుగురు చొప్పున మృతి చెందారు. కడప జిల్లాలో కరోనాతో ముగ్గురు మృతి చెందారు.

## వ్యాక్సిన్ విధానంపై కేంద్రాన్ని నిలదీసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, మే 31, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో అర్హులైనవారందరికీ కోవిడ్ టీకాలను ఈ ఏడాది చివరిలోగా ఇవ్వనున్నట్లు ఇవాళ సుప్రీంకోర్టుతో కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నది. జస్టిస్ చంద్రచూడ్, ఎల్ఎన్ రావు, ఎస్ఆర్ భట్‌లతో కూడిన ధర్మాసనాకి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ వివరణ ఇచ్చారు. సీరం ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇండియా, భారత్ బయోటెక్, రెడ్డీస్ ల్యాబ్ ఫార్మా సంస్థలు ఉత్పత్తి చేస్తున్న టీకాలు దేశంలోని 18 ఏళ్లు దాటినవారందరికీ సరిపోతాయన్నారు. ఫైజర్ లాంటి ఇతర వ్యాక్సిన్ ఉత్పత్తి సంస్థలతోనూ కేంద్రం సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఒకవేళ ఒప్పందం కుదిరితే.. అనుకున్న సమయానికి కన్నా ముందే వ్యాక్సినేషన్ ప్రక్రియ ముగుస్తుందని తుషార్ మెహతా తెలిపారు.వ్యాక్సిన్లు రాష్ట్రాలకు వేరువేరు ధరలకు ఎందుకు అమ్ముతున్నారని జస్టిస్ భట్ ప్రశ్నించారు. అయితే దీంట్లో పోటీ ఏమీ లేదని, ఎక్కువ చెల్లిస్తున్న రాష్ట్రాలు.. ఎక్కువ వాటా పొందుతున్నాయన్న వాదన అవాస్తమని సొలిసిటర్ జనరల్ తెలిపారు. ఎందుకు కొన్ని రాష్ట్రాలు, మున్సిపల్ కార్పొరేషన్లు టీకాల కోసం గ్లోబల్ టెండర్లు వేస్తున్నాయని జస్టిస్ చంద్రచూడ్ ప్రశ్నించారు. కేవలం 45 ఏళ్లు దాటిన వారికి మాత్రమే ఉచిత వ్యాక్సిన్లు ఎందుకు ఇస్తున్నారు. 18 ప్లస్ వాళ్లకు ఎందుకు ఇవ్వడం లేదని జస్టిస్ చంద్రచూడ్ అడిగారు. ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క రకంగా ఎందుకు వ్యాక్సిన్ ధరలను నిర్ణయించారని ప్రశ్నించారు. వ్యాక్సిన్ తీసుకోవాలంటే కోవిన్‌లో రిజిస్టర్ చేసుకోవడం తప్పనిసరా.. మరి గ్రామాల్లో ఇది వీలవుతుందా అని ఆయన అడిగారు.కోవిన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే స్లాట్లు దొరకడం లేదని, ప్రజలు ఎంతో ఇబ్బందిపడుతున్నారని, తనకు వ్యక్తిగతంగా ఎంతో మంది ఫోన్ చేసి ఆవేదన వ్యక్తం చేసినట్లు జస్టిస్ భట్ తెలిపారు. 45 ప్లస్ వాళ్లకు వాక్-ఇన్ ఉందా అని జస్టిస్ చంద్రచూడ్ అడగ్గా.. అవునని ఎస్‌జీ సమాధానం ఇచ్చారు. ఒకవేళ ఆఫ్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ పెడితే, అప్పుడు వేల మంది ఒకేసారి వ్యాక్సినేషన్ సెంటర్‌కు ఎగబడే ఛాన్సు ఉన్నట్లు తుషార్ తెలిపారు. పని ప్రదేశాల్లోనూ వ్యాక్సినేషన్ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. దీనిపై జస్టిస్ చంద్రచూడ్ మండిపడ్డారు. వ్యాక్సినేషన్‌పై పాలసీ డాక్యుమెంట్ కావాలని, కేవలం అఫిడవిట్ కాదు అని, పాలసీ డాక్యుమెంట్ ఇస్తే తాము పరిశీలిస్తామని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు.

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ఆధునిక వైద్యానికి ప్రత్యామ్నాయం లేదా..?

ప్రపంచంలో ఉన్న వైద్యాలన్నింటినీ అధ్యయనం చేసి వడకట్టినదే గదా 'ఆధునిక వైద్యం'. ఇంకా అనేక అధ్యయనాలు చేయాలి. కొత్త జబ్బులు విసిరే సవాళ్లు ఎప్పుడూ వుంటూనే వుంటాయి. చరకుడు రాసిన 'చరక సంహిత', శుశ్రూతుడు రాసిన 'శుశ్రూత సంహిత' లనూ, ఆయుర్వేద, సిద్ధ, యునానీ మందుల మీద 'ప్రభుత్వం ఆధ్వర్యంలో' మరింత పరిశోధనలు జరగాలి.రాన్రానూ ఇంగ్లీషు వైద్యం ఖరీదైపోతున్నది. అందుకే ఆయుర్వేద, సిద్ధ, యునానీ, హోమియో, ఎలక్ట్రో హోమియో, రేకీ, నాటు వైద్యం వంటి పేర్లతో నడుస్తున్న వైద్యాలను ప్రోత్సహించక తప్పదనే వాదం బలంగా వినబడుతున్నది. చరకుడు రాసిన 'చరక సంహిత', శుశ్రూతుడు రాసిన 'శుశ్రూత సంహిత' లనూ, ఆయుర్వేద, సిద్ధ, యునానీ మందుల మీద 'ప్రభుత్వం ఆధ్వర్యంలో' మరింత పరిశోధనలు జరగాలి. ముక్కు తెగిపోయిన వారికి మళ్ళీ ముక్కును అమర్చే ప్లాస్టిక్ సర్జరీ చేస్తుంటారు. క్రీస్తు పూర్వం మన దేశంలో 'శుశ్రూతుడు' చేసిన ఈ శస్త్రచికిత్స 'ఇండియన్ ఫోర్‌హెడ్ రినోప్లాస్టీ'గా ప్రపంచమంతటా ఇప్పటికీ ప్రాచుర్యంలో ఉంది. ఇంగ్లీషు వైద్యం లేదా అల్లోపతీ అనే దాన్ని ఒక వైద్య విధానంగానూ, మిగతావన్నీ ప్రత్యామ్నాయ వైద్య విధానాలనీ పిలుచుకోవాలా ? 500 సంవత్సరాల క్రితం వరకు మానవుడి శరీర నిర్మాణం ఎలా ఉంటుందో ఎవరికీ తెలీదు. మృతదేహాలను కోసి చూసిన తరువాతే 'దేహనిర్మాణ శాస్త్రం (ఎనాటమీ)' మనకు అర్థం అయింది. దాని తర్వాత అనేక పరిశోధనల అనంతరం 'దేహ ధర్మాలైన జీర్ణక్రియ, శ్వాసక్రియ, మెదడు-గుండెల పని తీరు వగైరాలన్నీ (ఫిజియాలజీ)' అర్థం అయ్యాయి. కాలక్రమేణా పరిశోధనలు మరింతగా ముందుకు సాగి, రోగాల సమయంలో శరీరంలో ఏయే మార్పులు వస్తుంటాయో కూడా (పేథాలజీ) తెలిశాయి.గాలిలో సూక్ష్మ జీవులు ఉన్నాయని తెలిసింది 160 సంవత్సరాల క్రితమే. వాటి ద్వారా వచ్చే జబ్బులు, రాకుండా ఏం చేయాలో, వస్తే ఏం చేయాలో తెలిసింది ఆ తర్వాతే (మైక్రోబయాలజీ).వందేళ్ళ క్రితం వరకూ యాంటీబయాటిక్స్ అనే మందులే లేవు. మొట్ట మొదటి యాంటీబయాటిక్ 'పెన్సిలిన్' ను 1942లో ఉపయోగించారు. ఇప్పుడు మనం వాడే మందులన్నీ ఆ తర్వాత కనిపెట్టినవే (ఫార్మకాలజీ).ఇంగ్లీషు వైద్యం అనబడే ఈ వైద్యానికి ముందు మన వాళ్ళు మందులేమీ వాడలేదా? వాడితే ఏం వాడారు? ఏ దేహధర్మాల ఆధారంగా వాడేవారు?పరిణామ క్రమంలో మనిషి పుట్టినప్పటి నుండీ బాధలు, జబ్బులు ఉండే ఉంటాయి కదా! తలనొప్పి, పంటి నొప్పి, దగ్గు, జ్వరం, దేహానికి దెబ్బలు, కాళ్ళ-చేతులు విరగడాలూ అన్నీ ఉంటాయి గదా! ఇంత ఎక్కువగా కాకపోయినా గుండెపోట్లు, షుగర్లు, బీపీలు, క్యాన్సర్లు కూడా ...పేర్లు వేరైనా - ఉండే ఉంటాయి!మరి వీటన్నింటినీ భరిస్తూ సుదీర్ఘ కాలం చూస్తూ ఊరుకోరు కదా? ఏదో ఒక వైద్యం చేసుకోకుండా బాధలు పడరు కదా?మొట్ట మొదటి మనిషే 'మొదటి వైద్యుడు'. మొట్ట మొదటి ఆడమనిషే 'మొదటి నర్సు'. అప్పట్నుండీ మానవుల బాధలను తగ్గించడానికి తమకు తెలిసిన, కనిపెట్టిన ప్రక్రియలను ఉపయోగిస్తూనే ఉన్నారు!గ్రీకులు, రోమన్లు, చైనా వారు, అరబ్బులు, భారతీయులు ఎక్కడి సమూహాలు అక్కడ వారివారి అనుభవంలో నేర్చుకొన్న విధానాల ఆధారంగా మనుషుల బాధలను తగ్గించడానికి వైద్యం చేసుకుంటూనే ఉన్నారు.యూరప్ లో 'గేలన్' (130-205 ఎ.డి) అనే ఆయన ప్రతిపాదించిన వైద్య సిద్ధాంతం ఆధారంగా 1500 సంవత్సరాల పాటు వైద్యం జరిగింది. వెసాలియన్' అనే శాస్త్రవేత్త దేహ నిర్మాణాన్ని (ఎనాటమీ), 'విలియం హార్వే' అనే ఇంకొక శాస్త్రవేత్త దేహ ధర్మాల్ని (ఫిజియాలజీ) శాస్త్రీయంగా అధ్యయనం చేసే వరకూ గేలన్ సిద్ధాంతం ప్రకారమే వైద్యం జరిగింది.మానవుడి ఆయుర్దాయం 100-110 సంవత్సరాలు. అయితే వంద సంవత్సరాల క్రితం వరకూ సగటు ఆయుర్దాయం 30-40 సంవత్సరాల మధ్యనే ఉండేది. ఈ రోజు అభివృద్ధి చెందిన దేశాలలో నగటు ఆయుర్దాయం 80 సంవత్సరాలకు పైగా ఉంటే, మన దేశంలాంటి వాటిలో 69 సంవత్సరాలకు పైగా ఉంది.ఆయుర్దాయం'తో పాటు 'శిశు మరణాల రేటు' వంటి అనేక ఆరోగ్య సూచికలన్నింటిలో ఇంత అభివృద్ధికి కారణం ఎందరెందరో శాస్త్రజ్ఞుల కృషే!అన్ని దేశాల వివిధ కాలాల పాత వైద్యాలలోని ఉపయోగపడే అంశాలన్నిటినీ ప్రయోగ నిరూపణ పూర్వకంగా మిళితం చేసుకున్నదే ఆధునిక వైద్యము.భారత దేశ వైద్యంలో 'సర్పగంధి' మొక్క వేళ్ళను కొన్ని శతాబ్దాల నుండి ఉపయోగిస్తున్నారు. ఈ వేళ్ళు నమిలితే కొంతమందికి ఆరోగ్యం మెరుగ్గా అనిపించేది. అలా ఎందుకనిపిస్తుందో తెలుసుకోవాలని 70 సంవత్సరాల క్రితం ప్రయోగశాలలో పరీక్షలు చేశారు. ఆ వేళ్ళలో 16 రకాల ఆల్కలాయిడ్స్ అనే రసాయనాలు ఉన్నాయి. వాటిలో ఒకటి అయిన "రిసర్పిన్" అనే ఆల్కలాయిడ్ తీసుకున్న వారికి 'అధికంగా ఉన్న రక్తపోటు' తగ్గుతోంది. మిగిలిన 15 ఆల్కలాయిడ్లకు దేహానికి ఉపయోగపడే ప్రభావం ఏమీ లేదని తేలింది. ఈ పరిశోధనల తర్వాత కూడా అందరికీ "సర్పగంధి వేళ్ళు మంచివి, అందరూ నమలండి" అని సలహా ఇస్తామా? అధిక రక్తపోటు ఉన్న వారికి మాత్రమే ఆ వేళ్ళలో నుంచి తీసిన 'రిసర్పిన్' అనే రసాయనాన్ని ఇస్తామా? అనేక అనవసర రసాయనాలు కలిగిన సర్పగంధి వేళ్ళను నమిలించినందుకు ప్రాచీన వైద్యాన్ని వెక్కిరిద్దామా? తప్పు గదా!కాలానికి వారికి తెలిసిన జ్ఞానాన్ని బట్టి కొన్ని బాధలకు కొన్ని వేళ్ళో, ఆకులో, పూలో, కాయలో, వాటి నుంచి వచ్చిన కషాయాలో ఇచ్చేవారు. కాలక్రమేణా దేహ నిర్మాణం, దేహ ధర్మం, రసాయన శాస్త్రం మనకు ఇంకా బాగా అర్థం అయినప్పుడు రోగాలకు సరైన కెమికల్స్ ను సరైన మోతాదులో ఇస్తున్నాము.గతంలో ప్రపంచంలో ఉన్న వైద్యాలన్నింటినీ అధ్యయనం చేసి వడకట్టినదే గదా 'ఆధునిక వైద్యం'. ఇంకా అనేక అధ్యయనాలు చేయాలి. కొత్త జబ్బులు విసిరే సవాళ్లు ఎప్పుడూ వుంటూనే వుంటాయి.

# ఇక ఈ అమ్మకాలు

తిరుపతి, మే 31, :రైతులు పండించిన పంటల విక్రయాలకు ఏర్పాటు చేయ దలిచిన ఇ-ప్లాట్‌ఫారం (ఎలక్ట్రానిక్ వేదిక) నిర్వహణా బాధ్యతలను చక్కబెట్టడానికి కేంద్రం ఆదేశించిన మేరకు స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్‌పివి)ను నెలకొల్పేందుకు అనుమతించింది. 'ఆంధ్ర ప్రదేశ్ రైతుల ఇ- విక్రయ కార్పొరేషన్ లిమిటెడ్' పేరుతో 2013 కంపెనీల చట్టం కింద రిజిస్ట్రేషన్ చేయించేందుకు సమ్మతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రూ. పది లక్షల షేర్ కేపిటల్‌తో కంపెనీని నెలకొల్పుతామని, తొలుత రూ.లక్ష మూలధన పెట్టుబడి పెట్టనున్నామని పేర్కొంది. వంద శాతం ప్రభుత్వ ఈక్విటీతో రిజిస్ట్రేషన్ చేసే కంపెనీకి వ్యవసాయ మార్కెటింగ్ కమిషనర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఎపి రైతు బజార్ల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్ కాగా వ్యవసాయ, హార్టికల్చర్ కమిషనర్లు, మార్క్‌ఫెడ్ ఎమ్‌డి డైరెక్టర్లుగా ఉంటారు. వారి పేరుతో ఒక్కో షేరు పెడతారు. ఈ తతంగం కోసం కేంద్రానికి చెందిన సెంట్రల్ మార్కెటింగ్ ఫండ్ రూ.12.51 కోట్లు విడుదల చేయాలని మార్కెటింగ్ కమిషనర్ ఆదేశాలిచ్చారు. ఈ కొత్త కార్పొరేషన్ కేంద్రం నుండి నిధులు పొందడానికేనా లేక ఇంకేమైనా కారణాలున్నాయా అన్న చర్చ సాగుతోంది. కార్పొరేషన్ వచ్చాక వ్యవసాయ మార్కెట్ కమిటీల పాత్ర ఏమిటి, మద్దతు ధరల మాటేమిటీ అన్నవీ అనుమానాలే! కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వ్యవసాయ చట్టాలను రైతులంతా వ్యతిరేకిస్తున్న వేళ రాష్ట్రంలో ఆ చట్టాల్లోని వివిధ అంశాల అమలుకు చాప కింద నీరులా రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా ఏర్పాట్లు చేస్తోందన్న సందేహాలూ వ్యక్తమవుతున్నాగుంటూరులో ఏర్పాటు చేసే ఇ-ప్లాట్‌ఫారం... రైతులు, దేశ వ్యాప్తంగా, దేశం వెలుపల ఉన్న ట్రేడర్ల మధ్య వాణిజ్యం సులభతరం చేస్తుందని జిఒలో తెలిపారు. కొత్తగా నెలకొల్పే కార్పొరేషన్ ఇ-ప్లాట్‌ఫారం నిర్వహణ, బోర్డింగ్‌ల నిరంతర పర్యవేక్షణ, ఫారమ్ గేట్ వెలుపల రైతులకు, బయ్యర్లకు జరిగే కొనుగోళ్లు, అమ్మకాలు ఇత్యాది వ్యాపార లావాదేవీలకు ఏర్పాట్లు, రవాణా, చెల్లింపులు, ఒప్పందాల విషయంలో వివాదాల పరిష్కారం వంటి వాటిని చూస్తుందిగ్రామాల్లోనే రైతులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలూ ఒకే గొడుగు కింద లభిస్తాయంటూ ఏడాది క్రితం సర్కారు రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె)ను నెలకొల్పిన విషయం తెలిసిందే. వాటికి అనుసంధానంగా మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ల (ఎంపిఎఫ్‌సి)ను ఏర్పాటు చేస్తోంది. ఆ సెంటర్ల పరిధిలో నిర్మించే వ్యవసాయ ఉత్పాదకాల నిల్వ ప్రదేశాలు, పంటల నిల్వకు గోదాములు, శీతల గిడ్డంగులు, యాంత్రీకరణ, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు తొలి దశలో రూ.2,718 కోట్లు ఖర్చవుతాయని ప్రాజెక్టు అంచనాలు రూపొందించారు. దానిలో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.264 కోట్లు, కేంద్రం వాటా 74 కోట్లు, లబ్ధిదారుల వాటా రూ. 18. 91 కోట్లు, రుణం రూ.2,361 కోట్లు అని ప్రతిపాదనలు చేశారు. గతేడాది కోవిడ్ మొదటి దశ ఉధృతంగా ఉన్న సమయంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకంటూ కేంద్రం 'ఆత్మ నిర్భర్ భారత్' ప్యాకేజిని ప్రకటించింది. దానిలో అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఎఐఎఫ్) ఉంది. ఎఐఎఫ్ నిధులు కావాలంటే కేంద్రం వ్యవసాయ పంటల కొనుగోలుకు నెలకొల్పిన ఇ-ప్లాట్‌ఫారంలో రాష్ట్రాలు చేరాలంది. ఎఐఎఫ్ నిధుల కోసం సర్కారు ఆర్‌బికెలను, వాటికి అనుసంధానంగా మల్టీపర్పస్ సెంటర్లను, ఇ-ప్లాట్‌ఫారంను దశల వారీగా నెలకొల్పుతోందని తెలుస్తోంది. దానిలో భాగంగానే కేంద్ర నిధులు, రుణాల కోసం స్పెషల్ పర్పస్ వెహికిల్ (కార్పొరేషన్) ఏర్పాటైంది. ఈ సంవత్సరం మార్చి 24న మల్టీపర్పస్ సెంటర్ల ప్రాజెక్టు అంచనాలకు సంబంధించిన జిఒనెం12లో ఈ విషయాలు చూచాయగా ఉన్నాయి. ప్రాజెక్టు అమలు ఏజెన్సీకి 'ఆత్మ నిర్భర్', ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలతో నెలకొల్పిన అగ్రి ఇన్?ఫ్రా ఫండ్ నుండి ప్రాజెక్టు విలువలో పది శాతం రూ.251.69 కోట్లు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడు సదరు ఏజెన్సీని నెలకొల్పుతున్నారు.

## రోడ్డున పడ్డ రోల్డ్ గోల్డ్ పరిశ్రమ

విజయవాడ, మే 31, :బందరు రోల్డ్‌గోల్డ్ పరిశ్రమపై కరోనా సెకండ్ వేవ్ ప్రభావం తీవ్రంగా పడింది. కరోనా నేపథ్యంలో ఏప్రిల్ 25 నుంచి జ్యూయలరీ పార్కుకు పూర్తి స్థాయి లాక్‌డౌన్ ప్రకటించడంతో ఆభరణాల తయారీ నిలిచిపోయింది. వరుసగా రెండో సీజన్లోనూ మూతపడడంతో యజమానులు ఆందోళన చెందుతున్నారు. తయారీ నిలిచిపోవడంతో 25 వేల మంది పీస్ వర్క్ కార్మికులు ఆదాయాన్ని కోల్పోయి పస్తులుండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.రోల్డ్‌గోల్డ్ ఆభరణాల తయారీ పరిశ్రమకు బందరు పెట్టింది పేరు. బందరులోని పోతేపల్లి ఇమిటేషన్ జ్యూయలరీ పార్కులో, వెలుపలా ఉన్న 340 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా యూనిట్లలో నెలవారీ టర్నోవర్ రూ.20 కోట్లుగా ఉంటుంది. ఇక్కడ తయారైన ఆభరణాలు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ముంబయి, కొల్‌కత్తా, ఢిల్లీ ప్రాంతాలతోపాటు రాష్ట్రంలోని పలు పట్టణాలకు రవాణా అవుతాయి. కరోనా ఫస్ట్‌వేవ్ లాక్‌డౌన్ తర్వాత ఈ పరిశ్రమ టర్నోవర్ సగానికి అంటే రూ.10 కోట్లకు పడిపోయింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో టర్నోవర్ క్రమంగా పెరిగి రూ.15 కోట్లకు చేరింది. పరిశ్రమ కాస్త కోలుకుంటుందనగానే కరోనా సెకండ్ వేవ్ ఉధృతమవడంతో మన రాష్ట్రంతోపాటు దేశంలోని అనేక రాష్ట్రాల్లో కర్ఫ్యూ, మళ్లీ లాక్‌డౌన్ పెట్టడంతో వ్యాపారం మరోసారి కుంటుబడింది. స్థానికంగానూ పాజిటివ్ కేసులు పెరగడంతో ఏప్రిల్ 25వ తేదీ నుంచి రోల్డ్‌గోల్డ్ తయారీదారులు పూర్తిగా తయారీని నిలిపివేసి లాక్‌డౌన్ ప్రకటించారు. వరుసగా రెండేళ్ల నుండి ఆదాయాలు కోల్పోవడంతో పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లిపోయిందని ఆందోళన చెందుతున్నారు. రోల్డ్‌గోల్డ్ పరిశ్రమలో ప్రత్యక్షంగా ఐదు వేల మంది పని చేస్తున్నారు. రాగి తీగలు చుట్టడం, డిజైన్లు అద్దడం, పూసలు ఎక్కించడం, ఎలక్ట్రిక్ ప్లేటింగ్‌తో నగిషీలు చెక్కడం, ప్యాకింగ్ చేయడం తదితర పనులను మరో 25 వేల మంది కార్మికులు చేస్తున్నారు. వీరికి పీస్ వర్కు ప్రాతిపదికన చెల్లింపులు జరుగుతాయి.

## మళ్లీ మొదటికొచ్చిన ముడసర్లోవ రిజర్వాయర్

విశాఖపట్టణం, మే 31, :రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించుకున్నట్లు'... నగరంలో కరోనా విలయం సృష్టిస్తుంటే అధికార పార్టీ నాయకులు ముడసర్లోవ రిజర్వాయర్ వైపు అడుగులు వేస్తున్నారు. ముడసర్లోవ చెరువును అభివృద్ధి చేయాల్సిందే. దీంట్లో ఎవరికీ భిన్నాభిప్రాయం ఉండనక్కర్లేదు. అయితే ప్రస్తుత సవాళ్లను అధిగమించకుండా ముడసర్లోవపై దృష్టి సారించడంపైనే పలు అనుమానాలు నగర వాసుల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రజా ఆస్తిగా ఉన్న ఈ 30 ఎకరాల ముడసరలోవ రిజర్వాయర్ పరిసరాలను పిపిపి పేర ప్రైవేట్‌కు అప్పగించేందుకే ఈ హడావుడి నెలకొంటుందన్నది నగర వాసులు భావిస్తున్నారు. ప్రజా సంక్షేమం-అభివృద్ధి ఏ ప్రభుత్వానికైనా రెండూ రెండు కళ్లు. ఈ రెండింటికంటే ముందుగా ప్రజారోగ్యం పెద్ద సమస్యగా నగరంలో ముందుకొచ్చింది. జివిఎంసి పరిధిలో అర్బన్ హెల్త్ సెంటర్లన్నీ పూర్తిస్థాయి సామర్థ్యంతో పనిచేస్తున్నాయా? అక్సిజన్ బెడ్స్ అన్నిట్లోనూ అందుబాటులో ఉంచారా? వైద్యులు, సిబ్బంది ఉన్నారా? ఏ రోగంతో వెళ్లినా చికిత్స అందించే పరిస్థితి ఉందా? అంటే పాలకులు తెల్లముఖం వేయాల్సిందే.ఈ ఏడాది ఏప్రిల్ 9న జరిగిన తొలి జివిఎంసి కౌన్సిల్ సమావేశం సందర్భంగా ముడసర్లోవ రిజర్వాయర్ ప్రాజెక్టు అభివృద్ధికి ప్లాన్ చర్చకు రాగా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ తీర్మానం సరైంది కాదంటూ సభ్యులు తిరస్కరించారు. తాజాగా ముడసర్లోవ రిజర్వాయర్‌ను రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి నేతృత్వంలో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, విఎంఆర్‌డిఎ కమిషనర్, జివిఎంసి అధికారులు పర్యటించారు. సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు దీనిపై సున్నితంగా అభ్యంతరం తెలియజేశారు. కరోనా నుంచి ప్రజలను ముందు రక్షించాలని విజ్ఞప్తి చేశారు. పైగా నాడు కౌన్సిల్‌లో డిపిఆర్ మాత్రమే తయారు చేస్తామని చెప్పి ఇప్పుడు ఏకంగా ప్రాజెక్టు పనుల కోసం రూ.50కోట్ల నుంచి రూ.70కోట్లతో పనులు చేపట్టేందుకు ప్రణాళికలు ఏమిటని ప్రశ్నించారు. తర్వాత జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ సైతం ముడసర్లోవ విషయంపై గత కౌన్సిల్ వ్యతిరేకిస్తే, ఇప్పుడెందుకు రాజకీయం చేస్తున్నారంటూ ప్రశ్నించారు.సందెట్లో సడేమియా అన్న చందాన ముడసరలోవ ప్రాజెక్టుపై అధికార పార్టీ నేతల కల్లు పడ్డాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. టిడిపి నాయకులు ఈ అంశంపై నోరుమెదపని పరిస్థితులు ఉంది. గతంలో ఆ పార్టీ అధికారంలో ఉన్న సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే ఈ చెరువులో సిల్టు తీసే కాంట్రాక్టు దక్కించుకుని, నిధులు భోంచేశారన్న ఆరోపణలు లేకపోలేదు. కాబట్టి ఇరు పార్టీలకూ ఇదో కల్పవృక్షంగా మారిపోయిందన్నది స్పష్టంగా తెలుస్తోంది. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి వత్తాసు పలకడమే జివిఎంసి యంత్రాంగం పని అన్నదానికి ఇదే తార్కాణం.విజృంభిస్తున్న కరోనాతో ప్రజలు ప్రాణాలను కోల్పోతున్నారు. వైద్యం ఇంకా అందని స్థితి కొనసాగుతుంది. వ్యాక్సినేషన్‌కు అతీ గతీ లేదు. లక్షల నగర జనాభాలో వ్యాక్సినేషన్ వేసింది వేలసంఖ్యలోనే. ఆరోగ్య పరిస్థితులు, వాతావరణం మెరుగు పడకుండా అభివృద్ధి అంటూ రాగం అందుకోవడం ఎంత వరకూ సమంజసం? పైగా దీంట్లో రాజకీయ ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయన్నది స్పష్టంగా తెలుస్తోంది. ముడసరలోవపై గడచిన 6ఏళ్ల కాలంలో జివిఎంసి, విఎంఆర్‌డిఎ అభివృద్ధి పేర ఖర్చు చేసిన నిధుల వివరాలను బయటపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆనందయ్య మందుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

మేరకు ఆనందయ్య మందును వాడుకునేందుకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. ఆనందయ్య మందులు వాడుతున్నామనే కారణంతో మిగిలిన మందులు ఆపవద్దంటూ ప్రజలకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అయితే అనందయ్య మందు వాడితే కరోనా తగ్గుతుందనేందుకు కచ్చితమైన ఆధారాలు ఏవీ లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఆనందయ్య మందుల వల్ల హాని కూడా లేదని తేలింది.

**రోగులు రావొద్దు**

ఆనందయ్య మందును తీసుకునేందుకు కొవిడ్ రోగులు కృష్ణపట్నం రావొద్దని ప్రభుత్వం సూచించింది. రోగుల బదులు వారి కుటుంబ సభ్యులు వచ్చి మందును తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేసింది. ఇలా చేయడం వల్ల కరోనా వ్యాప్తిని నివారించవచ్చని సూచించింది. ఆనందయ్య మందు పంపిణీలో కోవిడ్ ప్రోటోకాల్ పాటించాలంటూ ఆదేశించింది.

## 14 మెడికల్ కాలేజీల నిర్మాణానికి జగన్ శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

బ్లాక్ ఫంగస్ వైద్యాన్ని కూడా ఆరోగ్యశ్రీ పరిధిలో చేర్చామని.. రెండేళ్లలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా రూ.5,215 కోట్లు చెల్లించామని సీఎం జగన్ తెలిపారు. 1180 వాహనాలు 108, 104లను అందుబాటులోకి తీసుకొచ్చామని సీఎం జగన్ తెలిపారు.కోవిడ్ సమయంలో ఫ్రంట్‌లైన్ వర్కర్లుగా ఉండి మరణించిన వారికి కేంద్రం స్కీం వర్తించకపోతే.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5 లక్షలు అందజేస్తామని సీఎం వెల్లడించారు.

## ఎమ్మెల్యే కోరిక నెరవేరుస్తా: ఆనందయ్య

(మొదటి పేజీ తరువాయి)

ముందు చూపించకపోవడంతో దానికి కూడా అనుమతి నిరాకరించింది. ఇక ఆనందయ్య ఇస్తున్న మిగిలిన మందుల వల్ల ఎలాంటి హాని లేదని సీసీఆర్ఏఎస్ నివేదిక తేల్చడంతో ప్రభుత్వం వాటికి అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. కంట్లో వేసే డ్రాప్స్ విషయంలో పూర్తి నివేదికలు రావడానికి మరో 2%--%3 వారాల సమయం పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## విలేజ్ కోవిడ్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం



వేటపాలెం, మే 31, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని పాపాయి పాలెం పంచాయతిలలో ప్రత్యేక అధికారి ఐ కాశివిశ్వనాద్ అధ్యక్షతన సోమవారం విలేజ్ కోవిడ్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాశివిశ్వనాద్ మాట్లాడుతూ గ్రామంలో కోవిడ్ క్వారెంటైన్ సెంటర్ ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. అలాగే గ్రామంలో ఎవరైనా ఫంక్షన్ ఏర్పాట్లు చేసుకుంటే తప్పనిసరిగా పంచాయతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ కమిటీ ఇంచార్జ్ ఈఓఆర్డి గౌస్ మొహిద్దిన్ బాషా, కార్యదర్శి హై%శీ%దవి, విఆర్ఓ సత్యం, ఎఎన్ఎం అలకమ్మ, మహిళా శిశు సంక్షేమ అధికారి, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కరోనాతో కోటయ్య మృతి

**ఆనందయ్య మందుపై సందేహాలు**
**కరోనాతో విశ్రాంత హెడ్‌మాస్టర్ మరణం**
**కరోనాతో బాధపడుతూ 10 రోజులుగా చికిత్స**
**ఆనందయ్య మందుపై సందేహాలు**

నెల్లూరు,మే 31, ప్రజాపాలన ప్రతినిధి: నెల్లూరు జిల్లా కృష్ణపట్నానికి చెందిన ఆయుర్వేద వైద్యుడు ఆనందయ్య తయారుచేసిన మందు తీసుకుని కోలుకున్నట్లు చెప్పిన విశ్రాంత హెడ్‌మాస్టర్ కోటయ్య కన్నుమూశారు. కరోనాతో బాధపడుతున్న కోటయ్య 10 రోజులుగా నెల్లూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో ఆయనకు4 రోజులుగా వెంటిలేటర్ ద్వారా ట్రీట్‌మెంట్ అందిస్తూ వచ్చారు. అయినప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమించి ఆయన సోమవారం ప్రాణాలు కోల్పోయారు.ఆనందయ్య కరోనా మందుకు క్రేజ్ తీసుకొచ్చింది రిటైర్డ్ హెడ్ మాస్టర్ కోటయ్యే.హౌఆనందయ్య మందుహౌతనకు బాగా పనిచేసిందని, ఆయన మందును కళ్లల్లో వేసుకోగానే తనకు ఆక్సిజన్ లెవల్స్ బాగా పెరిగి ప్రాణాపాయం నుంచి బయటపడ్డానని కోటయ్య తెలిపారు. ఈ వీడియో సోషల్‌మీడియాలో బాగా వైరల్ కావడంతో ఆనందయ్య మందుకు ఫుల్ డిమాండ్ పెరిగింది. దీంతో అనేక ప్రాంతాల నుంచి ప్రజలు కృష్ణపట్నానికి బారులు తీరారు. తదనంతర పరిస్థితులతో ఆనందయ్య మందు పంపిణీకి బ్రేక్ పడింది. తిరిగి ఆనందయ్య మందు పంపిణీ ఎప్పుడు ప్రారంభిస్తారా? అని ప్రజలంతా ఎదురుచూస్తున్న సమయంలో కోటయ్య మరణం అందరినీ షాక్‌కు గురిచేసింది. ఈ ఘటనతో ఆనందయ్య మందు కరోనాను అంతం చేయగలదా? లేదా? అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ఆనందయ్య పంపిణీ చేస్తున్న కరోనా ఔషధంపై ఆయుష్ శాఖ నిపుణుల అధ్యయనం పూర్తి చేసింది. ఆయుష్ కమిషనర్ రాములు కృష్ణపట్నంలో పర్యటించి మందు తయారీలో వాడుతున్న పదార్థాలను పరిశీలించారు. ఆనందయ్య వినియోగిస్తున్న పదార్థాలు శాస్త్రీయంగానే ఉన్నాయని రాములు అభిప్రాయపడ్డారు.



# మెడికల్ కళాశాలను పర్చువల్‌గా ప్రారంభం చేసిన సిఎం జగన్

**-కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ,వలువురు ఎవెమ్మెల్యేలు, ఎంపీ,నాయకులు**

**-ప్రతి పార్లమెంట్ పరిధిలోనూ మెడికల్ కాలేజీ ఏర్పాటు**

**-రెండేళ్లలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా రూ.5,215 కోట్లు చెల్లించాం**

గురజాల, మే 31, ప్రజాపాలన ప్రతినిధి: శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 14 వైద్య కళాశాలల నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానం ద్వారా పిడుగురాళ్ల, మచిలీపట్నం, విజయనగరం, అనకాపల్లి, రాజమండ్రి, అమలాపురం, పాలకొల్లు, ఏలూరు, బాపట్ల, మార్కాపురం, మదనపల్లె, పెనుకొండ, నంద్యాల, ఆదోనిలో ఏర్పాటు చేయనున్న కాలేజీలకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ, ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. పేదవారికి వైద్య సేవలను అందుబాటులోకి




తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలోనూ టీచింగ్ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని, మెడికల్ కాలేజీలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 16 కొత్త మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పులివెందుల, పాడేరులో మెడికల్ కాలేజీల పనులు జరుగుతున్నాయని.. కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించామని సీఎం వెల్లడించారు.





## నిరుపేదలకు, ప్రయాణికులకు ఆహార పదార్థాలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

బాపట్ల, మే 31, ప్రజాపాలన ప్రతినిధి: నిరుపేదలకు, ప్రయాణికులకు ఆహార పదార్థాలు, మజిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం సంతోషం గా ఉంది అని బాపట్ల ఎల్. ఐ. సి డెవలప్మెంట్ ఆఫీసర్ శాస్త్రి అన్నారు.బాపట్ల లో తాను, మిత్రబృందము కలిసి ఏ కార్యక్రమం నిర్వహించం అని అన్నారు.ఈ సందర్భంగా స్థానిక రథం బజార్ దగ్గర, పాత బస్ స్టాండ్ దగ్గర, ఆధార్ సెంటర్ దగ్గర ఏ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ లాక్ డౌన్ సమయంలో ఉపాధి కోల్పోయిన వారికి సహాయం అందించుట మానవతా ధర్మం అని అన్నారు.ఈ కార్యక్రమంలో శాస్త్రి తో పాటు బి.సాంబయ్య, ఇనకొల్లు పోలీస్ రావు, సుధాకర్ గుప్త, కె.రాజారావు, భవనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నత్తల మార్తామ్మ చేసిన సేవలు మరువలేనివి:సిడిపిఓ బి.శైలజ



అల్లూరు (పిట్టలవానిపాలెం),మే 31, ప్రజాపాలన ప్రతినిధి: విధినిర్వహణలో నత్తల మార్తామ్మ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని సిడిపిఓ బి.శైలజ పేర్కొన్నారు.మండల పరిధిలోని చందోలు సెక్టార్ లోని అల్లూరు-నత్తలవారిపాలెంలో అంగన్వాడీ కార్యకర్తగా పని చేస్తూన్న నత్తల మార్తామ్మ పదవీ విరమణ చేసిన సందర్భంగా సోమవారం అల్లూరులో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిడిపిఓ బి.శైలజ హాజరై మాట్లాడారు.అంగన్వాడీ కేంద్రంలో ఓ కార్యకర్తగా పిల్లలకు అందించవాల్సిన సేవలను సమర్థవంతంగా అందించారన్నారు. ఉద్యోగ విరమణ పొందిన నత్తల మార్తామ్మ తన మిగితా జీవితాన్ని తన కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.అనంతరం నత్తల మార్తామ్మ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణకుమారి, చందోలు సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## అదుపు తప్పి పొదల్లోకి వాహనం

కందుకూరు,మే31(ప్రజాపాలన ప్రతినిధి ):కందుకూరు నియోజకవర్గం పరిధిలోని ఎన్ హెచ్ 16 జాతీయరహదారిలో శాంతినగర్ వద్ద సోమవారం ఉదయం నల్గొండకు చెందిన ఒక కారు అదుపుతప్పి ముళ్ల పొదల్లోకి వెళ్ళింది. కరోనా మందుకు కృష్ణపట్నం వెళుతున్న కారు నెంబర్ ఏపీ. జీరో నైన్. బియల్ 864మారుతీ కారు శాంతినగర్ వద్ద సదరు కారు డ్రైవర్ లారీని తప్పించబోయి రోడ్ ఎడమ వైపు మార్జిన్ లో బురద ఉండడంతో అదుపు తప్పి ముళ్లపొదల్లోకి వెళ్ళింది. కారులో డ్రైవర్ తో సహా నలుగురు వున్నారు. వారికి స్వల్ప గాయాలయ్యాయి. ఎలాంటి ప్రాణాపాయం లేదు.

## బొల్లా అసత్య ఆరోపణలు పై త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో సత్య ప్రమాణం చేసిన మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

నరసరావుపేట, మే 31, ప్రజాపాలన ప్రతినిధి: లిశివశక్తి లీలా అండ్ అంజన్ పౌండేషన్ కు ఎన్ ఆర్ ఐ ఫండ్స్ వస్తున్నాయని అసత్య ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ను కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో సత్య ప్రమాణానికి సిద్ధమా అని జీవీ ఆంజనేయులు సవాల్ చేస్తే భయంతో స్వీకరించని ఎమ్మెల్యే బొల్లా ఈ నెల 28న సత్య ప్రమాణానికి కోటప్పకొండకు వెళ్తున్న జీ.వీ ఆంజనేయులు ముందస్తు నోటీసులు ఇప్పించి పోలీసులచే అడ్డుకున్నారు.తమ ఫౌండేషన్ కు ఎటువంటి ఫండ్స్ రావడం లేదంటూ తన సొంత డబ్బుతో శివశక్తి ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని చేసిన వాగ్దానం ప్రకారం సోమవారం జీ.వీ ఆంజనేయులు కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి నందీశ్వరుని సాక్షిగా నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు సమక్షంలో సత్య ప్రమాణం చేశారు.



## వృద్ధురాలి శవానికి అంత్యక్రియలు నిర్వహించిన పంచాయతీ సెక్రెటరీ



కారంపూడి, మే 31, ప్రజాపాలన ప్రతినిధి: అనారోగ్యంతో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన మిర్యాల గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కరోనాతో మృతిచెందిన వృద్ధురాలి వద్దకు కుటుంబ సభ్యులు రాకపోవడంతో పెద్ద కొడుకుగా పంచాయతీ సెక్రెటరీ కె. కసిన్యా నాయక్ దగ్గరుండి వృద్ధురాలి అంత్యక్రియలు నిర్వహించారు. సెక్రెటరీ చేస్తున్న సేవలకు గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో లో వాలంటరీ వెంకటేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :సర్పంచ్ గుడ్డెపోగు రమేష్

పెద్దారవీడు,మే 31(ప్రజాపాలన ప్రతినిధి ):కరోనా మహమ్మారి బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుంకేసుల సర్పంచ్ గుడ్డెపోగు రమేష్ అన్నారు.సోమవారం మండలంలోని గ్రామ సచివాలయం దగ్గర వ్యాక్సిన్,టెస్టుల కార్యక్రమాన్ని సర్పంచ్ రమేష్ పెద్దారవీడు,తిప్పాయపాలెం ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలల డాక్టర్లు వెంకటేశ్వర్లు, హిమబిందు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కరోనా తీవ్రరూపం దాలుస్తున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేయించుకోవాలని,వ్యాక్సిన్ 130మందికి, టెస్టులు 50మందికి చేయటం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని భవిష్యత్ దూరం పాటిస్తూ ఎప్పటికప్పుడు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో సుంకేసుల గ్రామానికి 22 హెల్త్ పింఛన్లు వచ్చిన సందర్బంగా పెద్దారవీడు డాక్టర్ వెంకటేశ్వరరావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,అనంతరం పెద్దారవీడు, తిప్పాయపాలెం డాక్టర్లను శాలువాలతో సర్పంచ్, సచివాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్. పెద్దిరాజు, షేక్ కాశింపీరా,హెల్త్ సూపర్వైజర్ ఆర్.నాగేంద్రరెడ్డి,సరస్వతి దేవి, ఏఎన్ఎంలు బి.నిర్మల,బి. సుభానమ్మ,రజాత్ మేరి,వసుమతి,నాగమణి,ఎంఎల్ ఎంపీలు,స్పందన,జ్యోతి, వైసీపీ నాయకులు,వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## డెంగీ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి:శిఖా శాంసన్

బెల్లంకొండ: (ప్రజా పాలన) జాతీయ డెంగ్యూ దినోత్సవం వారోత్సవాలు సందర్భంగా చంద్రాజుపాలేం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ తెలిపారు వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పార్టీస్తే డెంగీ వ్యాధి నుండి రక్షణ పొందొచ్చని దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టాలంటే అవగాహన కీలకమని ఆయన అన్నారు వచ్చేది వర్షాకాలం కాబట్టి ప్రజలు దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు దోమతెరలు వాడాలని ఇంటిలోపల బయట నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో చట్టు శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు వై. పాప. సొమ్లి బాయి. విజయలక్ష్మి. ఆశావర్కర్లు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు






స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.

2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.

3.స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.

4.స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.

5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.

6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.

7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.

8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.

9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.

10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.

11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.

12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.

14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.

15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.

16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

# ప్రజాపాలన

## సంపాదకీయం

మంగళవారం 1, జూన్ 2021


# ఎస్సీ ఉపకులాలపై వివక్షత ఇంకెన్నాళ్లు?

భారత దేశానికి 1947లో స్వాతంత్రం వచ్చాక,1950 జనవరి 26నుండి భారతరాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత, దేశంలో ఎక్కడా లేనివిధంగా, తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలలో ఉన్న ఉపకులాలపై వివక్షత రోజురోజుకు ఎక్కువవుతూ ఆకులాలకు చెందిన ప్రజలు మరింత భయాందోళనలకు గురవుతున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

ఎస్సీలు లేదా దళితులంటే కేవలం మాల, మాదిగ రెండు కులాలు మాత్రమేననీ ప్రభుత్వాలు, అధికా రులు, చాలా మంది మేధావులు మరియు ప్రస్తుత సమాజం ఒక అపోహలో ఉన్నారు. కాని మాల, మాదిగ కులాలు కాకుండా ఇంకా 57 కులాలు ఉన్నాయనే విషయం నూటికి 99 శాతం ఈ వ్యవస్థలో తెలియని పరిస్థితి ఉంది.తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలలో 59 కులాలు ఉంటే, అందులో మాదిగ, మాల రెండు ప్రధాన కులాలుగా ఉన్నాయి. మిగతా 57 కులాలు ఉపకులాలుగా కొనసాగుతున్నాయి. ఉపకులాలలో కూడా ప్రస్తుతం కేవలం 24నుండి 25 ఉపకులాలు మనుగడలో ఉన్నాయని చెప్పవచ్చు.తెలంగాణ రాష్ట్రం నూతనంగా ఆవిర్భవించిన తర్వాత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్రసర్వే ప్రకారం షెడ్యూల్డ్ కులాల జనాభా 63,60,158 అందులో మాదిగలు 25,09,992 జనాభాతో 39శాతం,మాలలు 17,05,458 జనాభా తో 27శాతం ఉంటే,మిగతా 57ఉపకులాలు 21,44,718జనాభాతో 34శాతం ఉన్నారు.

దేశ స్వాతంత్రానికి పూర్వం షెడ్యూల్డ్ కులాల ప్రజలు అగ్రవర్ణాల చేతిలో సామాజిక,ఆర్థిక,విద్య రంగాలలో ఎలా అణిచివేతకు గురిచేయబడ్డారో అదేతరహాలో ఎస్సీ ఉపకులాలు మాల,మాదిగ కులాల కంటే రెట్టింపు స్థాయిలో నేటికి వివక్షకు గురవుతున్నాయనడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కరలేదు. అంటే ఇక్కడ అసలైన లబ్ధిదారులు ఎవరు? వివక్షతను అనుభవిస్తున్నదెవరు? అభివృద్ధి ఫలాలను ఎక్కువగా ఎవరు ఉపయోగించుకుంటున్నారు?షెడ్యూల్డ్ కులాలలో సమానత్వం సాధ్యమేనా? అనే అనుమానం కలగకమానదు.

తెలంగాణరాష్ట్ర ఎస్సి అభివృద్ధిశాఖ ప్రకటించిన రుణాల లబ్ధిదారుల వివరాలను పరిశీలించినట్లయితే.

2014-15 ఆర్థికసంవత్సరంలో మొత్తం 15,808 యూనిట్లకుగాను మాదిగలు 10,777 యూనిట్లతో 68.17శాతం, మాలలు 3,790 యూనిట్లతో 23.98 శాతం లబ్ధిపొందితే ఉపకులాలు 1,241 యూనిట్లతో 7.85శాతం లబ్ధిపొందడం జరిగింది.2015-16 ఆర్థికసంవత్సరంలో మొత్తం 42,499 యూనిట్లకుగాను మాదిగలు 28,898 యూనిట్లతో 68శాతం,మాలలు 10,279 యూనిట్లతో 24.19శాతం లబ్ధిపొందితే ఉపకులాలు 3,322 యూనిట్లతో 7.82శాతం లబ్ధిపొందడం జరిగింది.2016-17 ఆర్థికసంవత్సరంలో మొత్తం 1,44,083 యూనిట్లకుగాను మాదిగలు 1,10,592 యూనిట్లతో 69.82 శాతం,మాలలు 32,316 యూనిట్లతో 22.43శాతం లబ్ధిపొందితే ఉపకులాలు 11,175 యూనిట్లతో 7.76శాతం లబ్ధిపొందడం జరిగింది.2017-18 ఆర్థికసంవత్సరంలో మొత్తం 84,365 యూనిట్లకుగాను మాదిగలు 58,105 యూనిట్లతో 68.87శాతం,మాలలు 20,314 యూనిట్లతో 24.08శాతం లబ్ధిపొందితే ఉపకులాలు 5,946 యూనిట్లతో 7.05శాతం లబ్ధిపొందడం జరిగింది.2018-19 ఆర్థికసంవత్సరంలో మొత్తం 1,19,563 యూనిట్లకుగాను మాదిగలు 82,282 యూనిట్లతో 68.82శాతం, మాలలు 28,735 యూనిట్లతో 24.03 శాతం లబ్ధిపొందితే ఉపకులాలు 8,546 యూనిట్లతో 7.15శాతం లబ్ధిపొందడం జరిగింది.2020-21 ఆర్థికసంవత్సరంలో మొత్తం 31 యూనిట్లకుగాను మాదిగలు 20 యూనిట్లతో 64.52శాతం, మాలలు 06 యూనిట్లతో 19.35శాతం లబ్ధిపొందితే ఉపకులాలు 05 యూనిట్లతో 16.13శాతం లబ్ధిపొందడం జరిగింది.అంటే మొత్తంగా 2014-15 ఆర్థికసంవత్సరం నుండి 2020-21 వరకు ఏడు సంవత్సరాల కాలంలో మొత్తం 4,06,349 యూనిట్లకుగాను మాదిగలు 2,80,674 యూనిట్లతో 69.1శాతం,మాలలు 95,440 యూనిట్లతో 23.5శాతం లబ్ధిపొందితే ఉపకులాలు 30,235 యూనిట్లతో 7.4శాతం లబ్ధిపొందడం చూస్తుంటే 34శాతం జనాభా కలిగిన ఉపకులాలు సరాసరి కేవలం 7శాతం లబ్ధిపొందడం దేనికి నిదర్శనమో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలలో అత్యంత వెనుకబాటుతనానికి గురవుతున్న కొన్నికులాలను పరిశీలిస్తే..

8 లక్షల జనాభాతో బైండ్ల (ఘంబాల,అసాదుల,కొలుపుల,పోతరాజుల,ద్యావతి), 5 లక్షల జనాభాతో బేడ(బుడగ)జంగాలు, లక్ష 50వేల జనాభాతో మోచి, లక్ష ఇరవైవేల జనాభాతో చిందు,70 వేల జనబాతో గోసంగి,లక్ష 50వేల జనాభాతో హోలియదాసరి,50వేల జనాభాతో సమగర,70వేల జనాభాతో డక్కలి,70వేల జనాభాతో మాస్టిన్,30వేల జనాభాతో మిత్తలయ్యావార్లు మొదలైన కులాల వారు ఉన్నారు.వారి జీవనోపాధిని సైతం పరిశీలిస్తే..

బైండ్లవారు గ్రామ దేవతలైన ఎల్లమ్మ, మైసమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, ఈదమ్మ మొదలగు సకల గ్రామ దేవతలకు పూజారులుగా వ్యవహరిస్తూ మరియు మాదిగలకు పౌరోహిత్యం చేస్తూ జీవనం గడుపుతున్నారు. 1820 సం. మరియు1920 సం. ప్రాంతాలలో కలరా,ప్లేగు మరియు గత్తర మహమ్మారుల నుండి ఎంతోమంది ప్రజలు ప్రాణాలను కోల్పోతుంటే మూలికా వైద్యం ద్వారా చికిత్స చేసి ప్రజల ప్రాణాలను కాపాడారు, అవి అంటువ్యాధిలు కావడం మూలంగా ఎంతోమంది బైండ్ల పూర్వీకులు ప్రాణత్యాగాలకు వెనుకాడకుండా నాడు గ్రామాలను సంరక్షించారు. అలాగే గ్రామాలలో సబ్బండ వర్ణాలు ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే బొడ్రాయి పండుగకు ప్రధానపూజారులు బైండ్ల వారే కావడం గమనార్హం. మాల జంగం,మాదిగ జంగం (నులక చందయ్యలు),మిత్తలయ్యావార్లు వీరు మాల మాదిగలకు పౌరోహిత్యం చేస్తుంటారు.

13వ శతాబ్దంలో చెప్పులు కుట్టే వృత్తిలో జన్మించి భక్తి ఉద్యమం ద్వారా సామాజిక అసమానతలను ప్రశ్నించిన శ్రీ గురు సంత్ రవిదాస్ గారిని కుల గురువుగా పూజించే చర్మకార (చెప్పులు కుట్టే)వృత్తి పై ఆధారపడి జీవించే మోచి, సమగర కులాల ప్రజలు రాజుల మరియు నైజాం కాలం నుండి అనాదిగా పశువుల చర్మం తో రకరకాల చెప్పులు తయారు చేసి మానవాళికి రక్షణ కల్పిస్తూ కుల వృతినే నమ్ముకుని జీవిస్తూ నేటికి వివక్షతను అనుభవిస్తూ, నేడు చెప్పుల తయారీ రంగంలోకి కార్పొరేట్ సంస్థలు ప్రవేశించడంతో వారు ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో జీవనం గడుపుతున్నారు. 50 వేల జనాభా కలిగిన నేతకాని(మాలసాలె)సేవలు గ్రామాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. హోలియదాసరులు, బేడ(బుడగ)జంగాలు,గోసంగి వారు పూసలు,చిన్నపిల్లల బొమ్మలు అమ్ముకుంటూ సంచారజీవనం చేస్తూ అష్టకష్టాలు పడుతున్నారు. యక్షగానంపై ఆధారపడిన చిందులు,మాదిగలపై ఆధారపడి జాంబపురాణం చెప్పుకునే డక్కలి వారు,సర్కస్ పై ఆధారపడిన మాస్టిన్ వారు ప్రస్తుత పరిణామ క్రమంలో వచ్చిన మార్పువలన ఎలాంటి జీవనోపాధిలేక అష్టకష్టాలు పడుతూ,విభిన్న రకాల పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. గ్రామాలలో చనిపోయినవారికి బొందలు తీసే బ్యాగరి వారు భిన్న వృత్తులను ఎంచుకున్న మాంగ్, మాంగ్ గరోడి, మహర్ మరియు పాకీ (సఫాయికర్మచారి)కులాల పరిస్థితులు ప్రస్తుతం ఎంతో దయనీయంగా ఉన్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తెలంగాణ ప్రాంతంలో శతాబ్దం క్రితం నుండి షెడ్యూల్డ్ కులాలలో ఉన్న ఉపకులాలపై వివిధ ప్రభుత్వాలు వేసిన కమిటీల నివేదికలను పరిశీలిస్తే..

1891లో నిజాంప్రభుత్వం జనాభా గణన చేయించాలని మిర్జా మెహిదీఖాన్ ను ఆదేశించడంతో ఆయన సమర్పించిన నివేదిక ఆధారంగా ఎస్సీ ఉపకులాలు అయినటువంటి బైండ్ల,మోచి,మాంగ్,మాల జంగం,మాదిగ జంగం,గోసంగి, చమార్, డక్కలి,మహార్,మిత్తలయ్యావార్లు,మాంగ్ గరోడి కులాలు అస్థిత్వంతో గౌరవంగా బ్రతికినట్లు తెలియజేశారు. అలాగే 1920లో నిజాంహయాంలో సయ్యద్ సిరాజ్ ఉల్ హసన్ కులాలపై పరిశోధనచేసి కులాలను మూడు భాగాలుగా విభజిస్తూ అగ్రవర్ణాలకు సంబంధించిన వారిని హిందూ వర్గంగా, ప్రస్తుత బీసీ ఎస్సీ కులాలను ఆది-హిందూ వర్గంగా మరియు గిరి ప్రాంత వాసులను తెగలుగా గుర్తించడం జరిగింది. ఈనివేదికలో సైతం ఎస్సీ ఉపకులాలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నట్లు పేర్కొన్నారు.1931లో నిజాంసర్కార్ గులాం మహమ్మద్ ఖాన్ ను హైదరాబాద్ స్టేట్ సెన్సెస్ కమిషనర్ గా నియమించి కులాలపై నివేదిక కోరగా,అతనుసైతం సయ్యద్ సిరాజ్ ఉల్ హసన్ నివేదిక ఆధారంగా అధ్యయనంచేసి 24,73,230 ఎస్సీ జనాభాలో మాదిగలు 6లక్షలు,మాలలు 4,66,473 మరియు ఉపకులాలు 12,90,000 (ఇందులో మహారాష్ట్ర,కర్ణాటకకు చెందిన చమార్,మహార్,మాంగ్,ధోర్ కులాల వారు రాష్ట్రాల విభజన జరిగినప్పుడు ఆయా రాష్ట్రాలకు వెళ్లడం జరిగింది). ఈనివేదికలో సైతం ఎస్సీ ఉపకులాలు ఆత్మగౌరవంతో అభివృద్ధి దిశలో ఉన్నట్టు ప్రకటించారు. 1950 జనవరి 26లో భారతరాజ్యాంగం అమలులోకిరావడంతో, కేంద్ర ప్రభుత్వం 32 కులాలు కలిగిన షెడ్యూల్డ్ కులాల జాబితాలో 30 ఉపకులాలు ఉన్నట్లు తేదీ: 11-08-1950 లో రాష్ట్రపతి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది.1956 లో ఆంధ్రప్రదేశ్ భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత అక్టోబర్ 29, 1956 నాడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నివేదిక మరియు సయ్యద్ సిరాజ్ ఉల్ హసన్ నివేదికల ఆధారంగా తెలంగాణ ప్రాంతంలో 28 కులాలు కలిగిన ఎస్సీ కులాల జాబితాలో 26 ఉప కులాలు ఉన్నట్లు రాష్ట్రపతి గెజిట్ విడుదల చేశారు.1961లో భారత రాష్ట్రపతి 5 కులాలు (బుడ్గమాలజంగం,మాలదాసరి,చింద,మిత్తలయ్యావార్లు) ఉపకులాలపై అధ్యయనం చేయడానికి అప్పటి ఆంధ్రప్రదేశ్ సెన్సెన్ కమిషనర్ బి.సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో కమిటీ వేయగా,అందులో వీరు ఆర్థిక,సామాజిక,రాజకీయంగా వెనుకబడి,కులవృత్తులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు కావున జీవనోపాధి కొరకు వ్యవసాయాధారిత భూములు,విద్య,వైద్యం మరియు మొదలగు మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది. కాని అప్పటి ప్రభుత్వంగాని ఆ తర్వాత ఏర్పాటైన ఏ ప్రభుత్వం సైతం వారిని పట్టించుకున్న దాఖలాలులేవు. 2014లో తెలంగాణ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ ఉపకులాలు ఆర్థిక,సామాజిక,రాజకీయ,విద్య మరియు ఎంతో వివక్షతకు గుర్వడమే కాకుండా హింసాత్మకమైన సంఘటనలను మచ్చుకు కొన్ని చూస్తే అర్థమవుతుంది.

2015 డిసెంబర్ 6న రంగారెడ్డి జిల్లాలో 19 సంవత్సరాలు కలిగిన కందుకూరి కిరణ్ కుమార్ యొక్క తల,మొండెం వేరుగా చేసి అత్యంత దారుణంగా హత్యగావించబడితే, ఎఫ్ ఐ ఆర్ నమోదైన కూడా ఇప్పటివరకు నిందితులను అరెస్ట్ చేయకపోవడం దేనికి నిదర్శనమో అర్థంకానీ పరిస్థితి. 2017 లో హైదరాబాద్ లో నివాసముంటున్న 13 సంవత్సరాలు వయసు కలిగిన మైనర్ బాలిక అత్యాచారానికి, హత్యకు గురైతే ఇంతవరకు నిందితులను పట్టుకోలేదు అంటే కారణం ఏమిటి? 2018 జనవరిలో నల్గొండ జిల్లాకు చెందిన ఆమనూరి జంగయ్య కుటుంబంపై సామూహిక దాడిచేసి,నివాసాన్ని కూల్చివేసి, అంగవైకల్యం ఏర్పడేవిధంగా విచక్షణారహితంగా దాడి చేసి రాజకీయ పలుకుబడి వల్ల ఇప్పటికి కేసు ముందుకు పోవడం లేదంటే ఈ కులాల పరిస్థితి ఏంటో అర్థం అవుతుంది. 2019 లో కొమరం భీం జిల్లాకు చెందిన టేకు లక్ష్మి అత్యాచారం మరియు హత్య జరిగిన కేసులో ఏం జరిగిందో అందరికీ తెలిసిందే, 2020 మేలో వికారాబాద్ జిల్లా కు చెందిన ఏపూరి సాయన్న దంపతులపై హత్యాయత్నం జరిగిన కేసులో ఎలాంటి పురోగతి లేకపోవడం వీరి దీనస్థితిని చూపిస్తుంది.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మరెన్నో సంఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి.ఎన్నో ఆశలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సైతం ఉపకులాలపై వివక్షత చూపుతూ అభద్రతాభావానికిలోనుచేస్తున్నారనడంలో నిజంలేకపోలేదు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం పైన నివేదించిన వివరాల ప్రకారం ఇప్పటివరకు ఉపకులాలకు జరిగిన వివక్షతను దృష్టిలో ఉంచుకుని, ఇప్పటికే ప్రక్కనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సి ఉపకులాలకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఎస్సీ ఉపకులాల అభివృద్ధి కోసం 1000 కోట్ల రూపాయలతో ఒక ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. రాజ్యాంగపరంగా దళితులకు వస్తున్న పథకాలలో జనాభా దామాషా ప్రకారంగా ఉపకులాలకు సైతం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఎస్సి ఉపకులాల పై జరుగుతున్న అన్యాయాలు, దాడుల పై చట్ట సభలలో తమ వాణిని ప్రభుత్వానికి వినిపించుటకు ఉపకులాల ప్రతినిధులను తక్షణం నామినేటెడ్ ఎమ్మెల్సీలుగా నియమించాల్సిన భాధ్యత ప్రభుత్వం పై ఉంది. ఎస్సి %ు% ఎస్టి కమిషన్ లో ఈ ఉపకులాలకు చెందిన ప్రతినిధులను సభ్యులుగా నియమించాల్సిన ఆవశ్యకత ఉన్నది. అలాగే %ణఎవీజ%( జిల్లా ఎస్సి %ు% ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్) ప్రతి జిల్లా కమిటీలలో ఉపకులాలకు చెందిన ప్రతినిధులకు తప్పకుండా అవకాశం కల్పించాలి. అదేవిధంగా ఉపకులాలకు సామాజికంగా రక్షణ కల్పిస్తూ,ఆర్థిక భరోసానిస్తూ,రాజకీయాలలో అవకాశాలు ఇస్తూ,అన్నిరకాల మౌలిక వసతులను సమకూర్చి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈవిషయంలో ప్రభుత్వం ప్రత్యేకదృష్టి కేంద్రీకరించి,వీలైనంత త్వరలో నిర్ణయం తీసుకొని, నెరవేరుస్తారని ఆశిద్దాం.

# ఈ వైఖరి తెలుగు ప్రజలకు న్యాయం చేస్తుందా...?

ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అని ఎద్దేవా చేస్తూ హోదా తిరస్కరించి, విభజన హామీలను అమలు చేయని బిజెపి ని తప్పు పట్టకపోవడమేమిటి? ఈ అంశాలపై 2018 నుండి 2019 ఎన్నికల్లో సైతం తాము చేసిన విమర్శలు, విద్యార్థులతో సహా వివిధ తరగతులవారీ, ప్రాంతాలవారీ సమీకరణల్లో కేంద్రాన్ని ఆనాడు నిలదీసిన టిడిపి నేతలకు ఇప్పుడేమైందన్నది సామాన్యుల ప్రశ్న. హోదా సాధన విషయంలో వైసిపి, ముఖ్యమంత్రి ప్రయత్నాల్లో లోపాలను ప్రతిపక్షం తప్పక ఎండగట్టాల్సిందే. అయితే, అసలు దోషిని వదిలేసి ఇలా విమర్శలు చేస్తే వారి చిత్తశుద్ధిని ప్రజలు విశ్వసించరు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తెలుగు ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణా నినాదంతో భారత రాజకీయ యవనికపై కొంగొత్త చరిత్రను సృష్టించిన నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ తన దిశను మార్చుకుంటోందా? తెలుగు ప్రజల హక్కులకోసం కేంద్రంపై తెగబడి పోరాడిన ఆ పార్టీయేనా ఇది? రాష్ట్రానికి ప్రత్యేక హోదాను తిరస్కరించి, విభజన హామీలను అటకెక్కించిన బిజెపిని పల్లెత్తుమాట అనలేదెందుకు? కోవిడ్ మహమ్మారి కట్టడిలో మోడీ ప్రభుత్వం అన్ని విధాలా విఫలమైందని అంతర్జాతీయ మీడియాతో సహా అందరూ ఘోషిస్తున్నా టిడిపి ఆ ఊసే ఎత్తలేదెందుకని? మోడీ సర్కారు తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు మొదట్లో మద్దతునిచ్చింది. కాని, వాటికి వ్యతిరేకంగా దేశమంతటా అన్నదాతలు ఆరు నెలలుగా ఆందోళనా పోరాటాలు సాగిస్తుంటే తన వైఖరిని పునరాలోచించుకోవాలని అనిపించలేదా? బిజెపి సాగిస్తున్న మత విద్వేష రాజకీయాలను, గో గూండాల అఘాయిత్యాలను సెక్యులర్ పార్టీగా చెప్పుకొనే టిడిపి ఖండించలేదు సరికదా కనీసం లౌకిక రాజ్యాంగ విలువలకు కట్టుబడి వ్యవహరిస్తానని మాటవరసకైనా అనలేదు. మే 27,28 తేదీల్లో జరిగిన మహానాడు తీర్మానాలు, నేతల ప్రసంగాలు పరిశీలించినవారికి ఇలాంటి పలు సందేహాలు కలుగుతాయి.

మోడీ సర్కారు వైఫల్యం కనపడదా ?

మహానాడులో తొలిరోజు "కోవిడ్ కట్టడిలో తీవ్ర వైఫల్యాలు-తలకిందులైన కుటుంబ ఆదాయం" తీర్మానాన్ని ప్రవేశపెట్టడం ప్రజల తక్షణ సమస్యపై శ్రద్ధకు నిదర్శనంగా భావించవచ్చు. 'పాజిటివ్ కేసులు, మరణాలు సహా ప్రతి విషయంలో తప్పుడు లెక్కలు చూపుతున్నారన్నారు. కరోనా తొలి రోజు నుండి కూడా ప్రజల్ని మభ్యపెడుతున్నారు, ఆస్పత్రుల్లో వైద్యం అందించలేకపోవడం ప్రభుత్వ వైఫల్యం కాదా?' అని ప్రతిపక్షం ప్రశ్నించడం సబబే! తిరుపతి రుయా ఆసుపత్రితో సహా హిందూపురం, విజయనగరం తదితర ఆసుపత్రుల్లో ఆక్సిజన్ కొరత కారణంగా సంభవించిన మరణాలకు రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా నిలపవచ్చు. అయితే, కోవిడ్ మహమ్మారి అదుపునకు అవసరమైన చర్యలు చేపట్టకపోవడమేకాక ముందస్తు నోటీసు లేకుండా లాక్‌డౌన్‌తో దేశాన్ని అతలాకుతలం చేయడం మొదలు మందులు, ఆక్సిజన్, అత్యంత కీలకమైన వ్యాక్సిన్ ఉత్పత్తి, పంపిణీ వరకూ అన్నిటా విఫలమైన మోడీ సర్కారుపై ఒక్క విమర్శ కూడా లేకపోవడం దారుణం.

గురివింద చందం కాదా !

రాష్ట్రంలో స్టేట్ టెర్రరిజం నడుస్తోందని, ప్రభుత్వ తప్పిదాలపై ఎవరు మాట్లాడితే వారి నోరు మూయించే ప్రయత్నం పోలీసులతో చేస్తున్నారని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు విమర్శించారు. ప్రభుత్వ చర్యలను న్యాయస్థానాలు కూడా తప్పుపట్టాయని, కోర్టులను కూడా ప్రభుత్వం బెదిరిస్తుంటే ప్రజాస్వామ్యం ఎక్కడ ఉంది? రాష్ట్రంలో వాక్ స్వాతంత్ర్యం ఉందా? అని ప్రశ్నించారు. అయితే, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతిపక్షాలపై ముఖ్యంగా ప్రజల సమస్యలను ఎలుగెత్తే వామపక్షాలపై సాగించిన నిర్బంధాన్ని మరిచినట్టున్నారు. అది టిడిపి లేక వైసిపి అధికారంలో ఏ పార్టీ వున్నా ప్రజాందోళనల విషయంలో పోలీసుల వైఖరి ఒకేలా వున్నమాట నిజం. ప్రస్తుత ప్రభుత్వ అప్రజాస్వామిక పోకడలను నిర్ద్వంద్వంగా ఖండించాల్సిందే. అయితే, గతంలో జరిగిన తప్పులపై ఆత్మవిమర్శ చేసుకుంటేనే నిజాయతీగా వుంటుంది.

అసలు దోషిని వదిలేసి.....

ప్రత్యేక హోదాను ఎప్పుడు సాధిస్తారో జగన్‌మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలని మరో తీర్మానంలో టిడిపి డిమాండ్ చేసింది. హోదా, విభజన హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలంటూ చేసిన తీర్మానంలో కేసుల మాఫీ కోసం జగన్ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించింది. సి.ఎం తో పాటు వైసిపి ఎంపీలు రాజీనామా చేయాలని కూడా టిడిపి నేతలు డిమాండ్ చేశారు.

# దళితుల చైతన్యానికి ప్రతీక సూర నవల

సూర అనే నవలలో కథా నాయకుడు సూరడు. అతని తండ్రి చెన్నడు చదువుకోకపోయినా తన కొడుకు చదువుకోవాలని ఆశిస్తడు. అందువల్ల సూరడ్ని గ్రామం నుండి పట్టణంలోని హాస్టల్ కు చదువుకోవడానికి పంపిస్తాడు.రచయిత భూతం ముత్యాలు ఈ నవలలో కుల పురాణాలు,చెన్నని కథ, శూద్రులుగా ఎవరు ఎందుకు పిలవబడుతున్నా రో వివరించారు.అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో దళిత కుటుంబాలు, అగ్ర వర్ణాల చేతుల్లో ఏవిధంగా అణిచి వేయబడుతున్నారో చక్కగా చిత్రీకరించారు.దళిత కుటుంబాల్లోనే కాక గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక అంశాలు,దళితుల వైవాహిక జీవితం,దళితులు విద్య నేర్చుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కల్గి ఉంటారో తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు, గ్రామ దేవతల పేరిట ఎలా డబ్బులు గుంజుతారో వివరించారు. అంతే కాకుండా అగ్రవర్ణాల అణిచివేతను, దోపిడిని ఎదిరించ లేక చెన్నడు వారి కుటుంబంతో పాటు కొన్ని కుటుంబాల తో కలిసి బ్రతుకు దెరువు కోసం పట్టణాలకు వలస వెళ్ళడం అక్కడ కూడా తమ పేదరికం,దారిద్ర్యం వల్ల నిలువలేక తిరిగి తమ స్వంత గ్రామానికి వచ్చి నివసించడం జరుగుతుంది.

ఈనవలలో ఉద్యోగం పెట్టిస్తానని చెన్నడిని,చెంద్రిని మభ్యపెట్టి వారి నుండి డబ్బులు గుంజడం చూస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో దళితులు చదువుకోకపోవడం వల్ల దళితుల్ని అగ్రవర్ణాల వారు వేలిముద్రలు వేయించుకొని వారి




భూముల్ని ఎలా కబ్జా చేస్తారో వాళ్లను ఎలా మోసం చేస్తారో రచయిత చక్కగా చూపించారు.ఇప్పటికీ ఇలాగే మోసం చేసి దోపిడీ చేయడం అక్కడక్కడ మనం చూస్తూనే ఉన్నాం.ఇలా మోసాలకు దోపిడీలకు పాల్పడుతూ నోటీసులు పంపడం వాళ్లకు కొత్తేమి కాదు. తర తరాలుగా ఇలా మోసానికి గురౌతున్నారు. అంతేగాక అగ్రకులాల వాళ్లు దళిత స్త్రీలపై లైంగిక అఘాయిత్యాలకు పాల్పడుతారో చెంద్రి, రంగి పాత్ర ల ద్వారా నిరూపించారు. రంగిలో ఎలాంటి పరిణతి కన్పించకపోయినా చెంద్రి మాత్రం ఆత్మభిమానం, ఆత్మగౌరవం,నిజాయితీ కలిగి ఉన్న చైతన్య స్త్రీ గా ఉంటుంది.దళితులలో వెనుకబాటుతనం, మూఢ నమ్మకాలు ఎలా ఉంటాయో వాటికోసం డబ్బులు ఖర్చు చేయడం వంటి విషయాలు సూరనికి నచ్చవు.ఈ నవలలో సామాజిక అంశాలతో పాటు భూమి సమస్య,అంటరానితనం, పురాణ విశేషాల గురించి వివరించారు గ్రామంలో ఉన్న కులవివక్ష,అంటరానితనం, కులాంతర వివాహాల వల్ల కుల సమస్య ఎలా తీరిపోనుందో అంబేద్కర్ భావజాలాన్ని ఇందు లో పొందుపరిచారు. చదువుకొని ఉద్యోగం చేస్తే తన కుటుంబం మాత్రమే బాగుంటుంది కాబట్టి చదువుకున్న వాళ్ళంతా దళితులు చదువుకునేలా,వాళ్ల హక్కులను కాపాడుకునేందుకు, నిత్యం చైతన్యంతో ఆత్మాభిమానం,ఆత్మగౌరవం కల్గి పోరాటం చేయాలనే భావజాలంతో సూరడు కూడా పట్టణం వదిలి తన గ్రామానికి వెళ్తాడు.ఇది బ్యాక్ టు విలేజ్‌ను కల్గి ఉండాలని రచయిత చెప్పదలచుకున్నట్లు అనిపిస్తుంది అంతేగాక తనతో చదువుకున్న నాగిరెడ్డి కూతురును జయమ్మను వివాహం చేసుకొని ఆదర్శవంతంగా నిలిచాడు.అగ్ర కులంలో పుట్టినా జయ సూరడి ఆదర్శభావాలను, ఆత్మాభిమానం,ఆత్మ గౌరవా నికి భంగం కల్గించకుండా పూర్తి స్వేచ్ఛను ఇవ్వడం కూడా ఆమె సంస్కారాన్ని తెలియజేస్తుంది. ఈ నవల కేవలం దళిత జీవితాలనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన, దోపిడీ, అణిచివేత, మోసపూరిత కుట్రల్ని చక్కగా విశ్లేషించారు.తెలంగాణ మాండలికంలో రాసిన ఈనవల మాండలిక భాషను అభిమానించేవారు ఆస్వాదిస్తారు. మిగతావారు చదవడంలో కొంత ఇబ్బంది గా అన్పించినా నవలలోని పాత్రలలో లీన మౌతారు ఇలాంటి రచనల వల్ల వాస్తవిక జీవితాలు ఎలా ఉంటాయో అర్థమౌతుంది. మరెన్నో రచనలు రచయిత రాయాలని ఆశిద్దాం.

**కాళేశ్వరం కృష్ణమూర్తి**
**9705196097**

# వినుకొండ ప్రభుత్వాసుపత్రిని 100 పడకలుగా అభివృద్ధి చేయండి

**-సీఎం జగన్ ను కోరిన ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు**
**-వర్చ్యువల్ విధానంలో సీఎం చేతుల మీదుగా పిడుగురాళ్ల మెడికల్ కళాశాల శంకుస్థాపన**
**-నెరవేరుతున్న చిరకాల కల**
**-మెడికల్ కళాశాల స్థాపనతో తీరనున్న వైద్యం ఇబ్బందులు**
**-సకాలంలో వైద్యం అందక ప్రాణాలు పోతున్న సందర్భాలు**
**-మెరుగైన వైద్యం దిశగా మెడికల్ కళాశాల స్థాపన చేస్తున్నందున సీఎంకు ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కృతఘ్నతలు**





గురజాల,మే 31, ప్రజాపాలన ప్రతినిధి: ఇటీవల మాచర్ల ప్రభుత్వాసుపత్రిని 100 పడకలుగా అభివృద్ధి చేయుటకు ఆమోదం తెలిపారు.. అలాగే వినుకొండ ప్రభుత్వాసుపత్రిని కూడా 100పడకలుగా మార్చాలని..సీఎం జగన్ మోహన్ రెడ్డిని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కోరారు. సోమవారం వర్చ్యువల్ విధానంలో సీఎం జగన్ చేతుల మీదుగా జరిగిన పిడుగురాళ్ల మెడికల్ కళాశాల శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు. పిడుగురాళ్ల వద్ద గల బ్రాహ్మణ పల్లి వద్ద శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఎం తో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడారు.. పల్నాడు ప్రాంతం మెడికల్ సదుపాయాలకు ఆమడ దూరంలో ఉందనే చెప్పాలి. మెరుగైన వైద్యం కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి. ఒక్కోసారి ప్రాణాలు విడిచిన సందర్భాలు. ఇటీవల వినుకొండకు చెందిన లేడీ కానిస్టేబుల్ సకాలంలో వైద్యం అందక ప్రాణాలు విడిచింది. ఇలాంటి పరిస్థితులను మారుస్తూ.. ఈరోజు ఈమెడికల్ కళాశాలను నిర్మించటం ఎంతో సంతోషం. పలనాడు ప్రజల తరుపున సీఎం కు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. వైద్య కళాశాల తో వైద్య విద్య చేరువ అవుతుంది, మంచి వైద్యులను తయారుచేసుకోవచ్చు. వైద్య సిబ్బందితో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసుకోవచ్చు. ఎంపీ చెప్పిన ప్రతి అంశాన్ని పరిశీలించి... నెరవేరుస్తామని సీఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

## పలు రైళ్లు రద్దు చేసిన ద.మ.రైల్వే

ఒంగోలు, మే31 ( ప్రజాపాలన ప్రతినిధి ):కరోనా నేపథ్యంలో ప్రయాణికుల రద్దీలేని కారణంగా జూన్ 1 నుంచి 16వ తేదీ వరకు పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఆ రైళ్ల వివరాలను వెల్లడించింది. ప్రయాణికులకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నామని, ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించాలని రైల్వే శాఖ కోరింది.

రద్దు చేసిన రైళ్ల వివరాలు:

1. గూడూరు-విజయవాడ, 2.విజయవాడ-గూడూరు, 3.గుంటూరు-వికారాబాద్, 4. వికారాబాద్-గుంటూరు, 5. విజయవాడ-సికింద్రాబాద్,
6. సికింద్రాబాద్-విజయవాడ,
7. బీదర్-హైదరాబాద్,
8. సికింద్రాబాద్-బీదర్, 9.హైదరాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్, 10. సిర్పూర్ కాగజ్ నగర్ -సికింద్రాబాద్, 11. సికింద్రాబాద్-కర్నూల్ సిటీ, 12. కర్నూల్ సిటీ-సికింద్రాబాద్, 13.సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్,
14. సిర్పూర్ కాగజ్ నగర్ -సికింద్రాబాద్,
15. నర్సాపూర్-నిడుదవోలు, 16.నిడుదవోలు-నర్సాపూర్, 17. గుంటూరు-కాచిగూడ, 18.కాచిగూడ-గుంటూరు,
19.ఆదిలాబాద్-హెచ్.ఎస్.నాందేడ్,
20.హెచ్.ఎస్.నాందేడ్-ఆదిలాబాద్, 21.పర్భని-హెచ్.ఎస్.నాందేడ్, 22. ఎం.జీ.ఆర్.చెన్నయ్ సెంట్రల్-తిరుపతి, 23.విజయవాడ-ఎం.జీ.ఆర్.చెన్నయ్ సెంట్రల్, 24తిరుపతి-ఎం.జీ.ఆర్.చెన్నయ్ సెంట్రల్ మధ్య నడిచే రైళ్లను జూన్ 1నుంచి 16 వరకు రద్దు చేస్తున్నామని రైల్వేశాఖ తెలిపింది.

# బాపట్లలో 505 కోట్ల రూపాయలతో నిర్మించబోతున్న మెడికల్ కాలేజీ శంకుస్థాపన చేసిన కోన రఘుపతి








బాపట్ల,మే 31, ప్రజాపాలన ప్రతినిధి: బాపట్లలో 505 కోట్ల రూపాయలతో నిర్మించబోతున్న మెడికల్ కాలేజీని వర్చువల్ గా శంకుస్థాపన చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి మరియు హోమ్ మినిస్టర్ మేకతోటి సుచరిత , రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ , లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్ గారు, జిల్లా అధికారులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నందిగామ పట్టణంలో ఉన్న మీసేవ కేంద్రాలు అన్ని వెంటనే తెరవాలి:సిపిఎం



నందిగామ మే 31 ప్రజా పాలన: పట్టణంలో ఆధార్ సేవలు ప్రారంభించాలని సిపిఎం నందిగామ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి అర్జీ ఇవ్వటం జరిగినది. ఈ సందర్భంగా గా సిపిఎం పార్టీ నందిగామ మండల కా ర్యదర్శి కె . గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అ వలంబిస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ఆధార్ బ్యాం కు లింక్ కావలసి ఉన్నది. సదరు ఆధార్ బ్యాంకు లిం క్ చేయుటకు వాస్తవానికి నందిగామ లో ఆరు సెం ట ర్లో ఆధార్ సెంటర్లు ఉన్నాయి. కానీ ఒక సెంటరు మా త్రమే పని చేయటం వల్ల మీ సేవ కేంద్రం వద్దకు ప్రజ లు భారీ స్థాయిలో వస్తున్నారు. దానివలన కరోనా వై రస్ వ్యాపించే అవకాశం ఉన్నందున తక్షణం నంది గా మలో ఉన్న అన్ని ఆధార్ సేవలు అందించే సెంటర్లను ప్రారంభించాలని కోరారుఈ కార్యక్రమంలో చనుమొ లు సైదులు, సయ్యద్ కాశం శ్రీనివాస రావు ,కళ్యాణ్, కర్రీ వెంకటేశ్వరరావు, నారాయణ తదితరులు పా ల్గొ న్నారు.

## 100 శాతం పింఛన్ పంపిణీ కి చర్యలు చేపట్టాలి:ఎంపీడీవో డీజే నాయక్



బెల్లంకొండ: (ప్రజా పాలన) మండలంలోని పది సచివాలయాలకు మూడు వేల ఎనిమిది వందల యాభై నాలుగు మందికి 94లక్షల 18 వేల 250 రూపాయలు వివిధ సచివాలయాల కార్యదర్శులకు పంపిణీ చేయడం జరిగిందని బెల్లంకొండ ఎంపీడీవో డీజే నాయక్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు వారు మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ కార్యక్రమం మండలంలోని ప్రతి సచివాలయాల నందు 100% వాలంటీర్ల ద్వారా పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు

(1) బెల్లంకొండ 551 మందికి 13 లక్షల 43 వేల 250 రూపాయలు
(2) చంద్రాజుపాలెం 525 మందికి 12 లక్షల 61 వేల 250 రూపాయలు
(3) న్యూ చిట్యాల 288 మంది కి 711500 రూపాయలు
(4) కంది పాడు 286 మందికి ఆరు లక్షల 92000 వేలు
(5) మాచయపాలెం రెండు వందల ఎనభై తొమ్మిది మందికి 750750 రూపాయలు
(6) మన్నె సుల్తాన్ పాలెం 374 మందికి 9 లక్షల ఇరవై తొమ్మిది వేలు
(7) నాగిరెడ్డి పాలెం 664 మందికి1608000 వేలు
(8) పాపాయపాలెం 430 మంది కి1068500
(9) వన్నాయపాలెం రెండు వందల పదిహేను మందికి 508250 రూపాయలు
(10) వెంకటాయపాలెం 232 మంది కి 545750 రూపాయలు ఈ విధంగా గా ప్రతి సచివాలయానికి పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## 2న చేనేత మగ్గాల వద్ద కార్మికులను ఆదుకోవాలని దీక్ష

**- ఏపి. చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ**




రేపల్లె,మే 31, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా సంక్షోభం వలన సంవత్సర కాలంగా ఉపాది కోల్పోయిన చేనేత కార్మికులకు రూ. 10వేలు కరోనా సహాయంగా అందించాలని, కరోనా మహమ్మారి బారినపడి ప్రాణాలు కోల్పోయిన చేనేత కార్మికులకు, ఉపాధిలేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న నేతన్నల కుటుంబాలకు రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలని, రిజర్వేషన్ చట్టాని అమలు చేయాలని, చేనేత సహకార సంఘాలలోను, మాస్టర్ వీవర్స్ వద్ద నిల్వ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయాలని, రాయితీల రూపంలో సహకారం సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని తదితర డిమాండ్ల సాధనకు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికసంఘం రాష్ట్ర సమితి పిలుపుతో జూన్ 2వ తేది చేనేత కార్మికుల మగ్గాల వద్ద ఒక రోజు దీక్షను నిర్వహిస్తునట్లు ఏపి. చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ తెలిపారు. ఆదివారం భట్టిప్రోలులోని ఎఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకువస్తామని వాగ్దానాలు చేస్తున్న పాలకులు బడ్జెట్లో నిధులు కేటాయింకుండా మోసం చేస్తున్నారని బాలాజీ విమర్శించారు. చేనేత రక్షణకు నాలుగు కార్పోరేషన్ల ఏర్పాటు చేసి బడ్జెట్లో నిధులను కేటాయించలేదని ఆయన ఆరోపించారు. కేవలం నేతన్న నేస్తం పథకం ద్వారా సొంత మగ్గం ఉన్న కార్మికునికి రూ. 24వేలు సహాయం అందించేందుకు బడ్జెట్ లో 190 కోట్లు కేటాయించి చేతులు దులుపుకునది బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారాని కోరుతూ జూన్ 2వ తేది నిర్వహించనున్న దీక్షలలో చేనేత కార్మికులు పాల్గొని విజయం వంతం చేయాలని బాలాజీ కోరారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ నభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు, టి. రఘురాం ప్రసాద్, ఎఐటియుసి మండల అధ్యక్షులు బండారు శ్రీనివాసాలు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ నిషా బేగం పదవీ విరమణ సభ




పెనుగంచిప్రోలు31(ప్రజాపాలన) పెనుగంచిప్రోలు మండల తహసీల్దార్ గా పనిచేస్తున్న శ్రీమతి షాకిరు నిషా బేగం ఈ రోజు పదవి విరమణ సభ కార్యక్ర మంలో వారి దంపతులను పెనుగంచిప్రోలు అభివృద్ధి అధికారి బి రాజు, వైద్యాధికారి అనిల్ కుమార్,గ్రామ నర్పంచ్ వేల్పుల వద్మ కుమారి,జిల్లా వైఎస్సార్ సీపీ సీనియర్నాయకులువేల్పుల రవికుమార్,పెనుగంచిప్రోలు మండల పార్టీ నాయకులు వుట్ల నాగేశ్వరరావు ,వారి సతీమణి శ్రీమతి వుట్ల నాగమణి, ఈ ఓ పి ఆర్ డి పద్మావతి, పి ఆర్ ఏ ఈ భాస్కరా వు,పెనుగం చి ప్రోలు మండల సమైక్య అధ్యక్షురాలు బొమ్మి రాణి , మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు,మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసరావు, కొ నకంచి గ్రామ నాయకులు కనగాలశ్రీనివాసరావు,నవాబుపేట గ్రామ నాయకులు గింజవల్లి శ్రీనివాసరావు, మధు,పెనుగంచిప్రోలు సొసైటీ మాజీ అధ్యక్షులు నల్ల పునేని వెంకటనారాయణ, సచివాలయ సిబ్బంది, రె వెన్యూ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నా రు..

## నేడు మండలంలో కోన రఘుపతి పర్యటన



పిట్టలవానిపాలెం,మే 31, ప్రజాపాలన ప్రతినిధి: పిట్టలవానిపాలెం మండలంలో నేడు ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పర్యటించి పలు కార్యక్రమాలను ప్రారంభిస్తారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పిట్టలవానిపాలెం సి హెచ్ సి నందు ఆక్సిజన్ కాన్సర్ ట్రేడర్స్ పంపిణీ చేయడంతో పాటు చందోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన కోవిడ్ హోమ్ ఐసోలేషన్ సెంటర్ ప్రారంభంతో పాటు చందోలు నూతన గ్రామ సచివాలయం-1 ను ప్రారంభిస్తారని చెప్పారు.కావున మీడియా మిత్రులు ఈ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా ఎంపీడీవో కోరారు.

# కర్ఫ్యూ నిబంధనలు ఉల్లంగించిన వారిపై కేసు నమోదు





కారంపూడి, మే 31, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా విజ్రూంబిస్తున్న తరుణంలో రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రభుత్వం కర్ఫ్యూను విధించింది కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంగించినవారిపై కేసు నమోదు చేయటం జరిగిందని కారంపూడి ఎస్ఐ గల్లా. రవికృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం కర్ఫ్యూ విధించినప్పటికి కారంపూడి మండలంలో మాస్క్ లేకుండా అనవసరంగా బయట తిరుగుతున్నా 907 మంది పై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి 63,490 రూపాయలు అపరాధ రుసుం వాసులు చేసినట్లు ఎస్ఐ గల్లా. రవికృష్ణ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కర్ఫ్యూ సమయంలో కర్ఫ్యూ నిబంధనల ను ఉల్లంగించి బయట తిరుగుతున్నా 12 ఆటోలు,5మోటార్ సైకిల్ లు, ఒక టాటా ఏసి వాహనాన్ని సీజ్ చేసి సంబంధిత వాహన యజమానుల పై కేసులు నమోదు చేయటం జరిగిందని అయన తెలిపారు. అలాగే కర్ఫ్యూ సమయంలో నిబంధనలను ఉల్లంగించిన రెండు షాపుల యజమానుల పై 188 ఐపిసి డిజస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయటం జరిగిందని అయన తెలిపారు. ప్రభుత్వం కర్ఫ్యూ ను జూన్ 10 వరకు పొడిగించిందని నిబంధనలను ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. అనవసరంగా బయటకు రాకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించి కరోనా కట్టడికి కృషిచేస్తున్న పోలీస్ శాఖకు ప్రతిఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ప్రతిఒక్కరు మాస్క్ ధరించి, శానిటైజర్ ను ఉపయోగించి అన్ని జాగ్రత్తలు పాటించాలని కారంపూడి మండల ప్రజలను ఎస్ఐ రవికృష్ణ విజ్ఞప్తి చేశారు.

# రెండేళ్ల వైసీపీ అసమర్థ పాలనపై మండిపడ్డ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగావు టౌన్ వే31 ప్రజాపాలన: మాజీ శాసన స భ్యు రాలు తంగిరాల సౌమ్య సోమవారం ఉదయం తన కార్యాలయంలో ఒక ప్రకటనలో రెండేళ్ల వైసీపీ అసమర్థ పాలనపై మాట్లాడుతూ రెండేళ్ల వైసీపీ పా లన లో 92.5% హామీలు పూర్తయితే, వీటిని ఏ ఖా తాలో పెట్టారో తెలపాలన్నారు. 45 సంవత్సరాలకే మ హిళలకు ఇస్తానన్న పింఛను ఎక్కడని న ప్రశ్నించారు. కేంద్రంతో సంబంధం లేకుండా రైతు భరోసా కింద ఇ స్తానన్న 12,500 ఎక్కడ ?రెండేళ్లో పూర్తి చేస్తానన్న కడప ఉక్కు పరిశ్రమ ఎక్కడ ?రేషన్ లో సన్నబియ్యం పంపిణీ చేస్తాను అన్న హామీ ఎక్కడ ?వారంలో మీ ఇంటికి నడుచుకుంటూ వస్తుంది అన్న రేషన్ కార్డు ఎ క్కడ వారంలో రద్దు చేస్తాను అన్న సి.పి.ఎస్ ఎక్కడ కుటుంబంలో ఎంతమంది ఉన్న ఇస్తాను అన్న అమ్మ ఒడి పథకం ఎక్కడ ?25 లక్షల ఇళ్లు కట్టిస్తామన్న హా మీ ఎక్కడ ? అధికారంలోకి వచ్చిన వెంటనే చేస్తాను అన్న కాంట్రాక్టు ఉద్యోగాలు పర్మినెంట్ ఎక్కడ అధికా రంలోకి వచ్చిన వెంటనే ఇస్తాను అన్న 3,000 పింఛన్ ఎక్కడ ప్రమాణ స్వీకారం రోజు ప్రతి సంవత్సరం పెంచుతూపోతానన్న 250 పింఛను ఎక్కడ పరుగులు పె ట్టిస్తానన్న పోలవరం, అమరావతి ఎక్కడ ?తితిలి తు ఫాను బాధితులకు ఇస్తానన్న నష్ట పరిహారం ఎక్కడ ? బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తానన్న 50 రోజుల పర్య టన ఎక్కడ ?ప్రతి సంవత్సరం జనవరిలో విడుదల చేస్తానన్న ఉద్యోగ క్యాలెండర్ ఎక్కడ ?కరోనా బాధి తులకు ఇస్తాను అన్న 2000 సహాయం ఎక్కడ ? మ రణించిన వారి అంత్యక్రియలకు ఇస్తాను అన్న 15,0 00 ఎక్కడ ?ప్రతిపక్షంలో ఉండగా చేసిన అమరావతి, పోలవరంలో అవినీతి ఎక్కడ ?నాడు చంద్రబాబే కొట్టేశాడు అన్న పింక్ డైమండ్ ఎక్కడ ?నారా లోకేష్ బి నామీ అన్న శేఖర్ రెడ్డి ఎక్కడ ?మీ తండ్రిని చంపా డ న్న రిలయన్స్ అధినేత ఎక్కడ ?కేంద్రం మెడలు వంచి సాధిస్తాను అన్న ప్రత్యేక హెూదా ఎక్కడ ?రైతుల కో సం ఏర్పాటు చేస్తాను అన్న 3 వేల కోట్లతో ధరల స్థిరీ కరణ నిధి ఎక్కడ ? ప్రతి లీటరు పాలకు అదనంగా ఇస్తాను అన్న 4 రూపాయలు ఎక్కడ ? ప్రతిపక్షం నుం చి వచ్చేవారిని రాజీనామా చేయించి తీసుకుంటాను అన్న హామీ ఎక్కడ ఫైబర్ గ్రిడ్ లో అవి నీతి ఎక్కడ అని వైసీపీ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రశ్నిం చారు.





## ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని మర్యాదపూర్వకంగా కలిసిన నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్ర కుమార్

నందిగామమే31ప్రజాపాలన:నందిగామ రూరల్ సిఐ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఐవి నాగేంద్ర కుమార్ పట్టణంలోని శాసనసభ్యుల వారి స్వగృహం లో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ని ,పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంఅం దజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రూరల్ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన ఐవి నాగేంద్ర కుమార్ కు శు భాకాంక్షలు తెలిపారు ,అదేవిధంగా శాంతి భద్రతల వి షయంలో రాజీలేకుండా పని చేయాలని ఆదేశించారు

## పదవి విరమణ సన్మాన మహెూత్సవ సభలో ఘనంగా సన్మానించిన పాత్రికేయులు



పెనుగంచిప్రోలు31 మే(ప్రజాపాలన) పెనుగంచిప్రోలు మండల తహసీల్దార్ గా పనిచేస్తున్న శ్రీమతి షాకీరు నిషా బేగం ఈ రోజు పదవి విరమణ కార్యక్రమ ము లో పెనుగంచిప్రోలు మండలం పాత్రికేయులు పాల్గొని ఘనంగా సన్మానం చేసిన పాత్రికేయులు చేని. రాం బాబు దండా.రామకృష్ణ కోటే.సాయి కుమార్.

## రామారావు కుటుంబానికి ఆర్థిక సహాయం



బెల్లంకొండ,మే 31, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామారావు నాయక్ కుటుంబానికి బెల్లంకొండ రాజుపాలెం మాచవరం మండల పోలీస్ సిబ్బంది లక్ష రూపాయల వరకు పిడుగురాళ్ళ రూరల్ సీఐ ఆంజనేయులు గారి చేతుల నుండి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు స్థానిక ఎస్ఐ కే. రాజశేఖర్ తెలిపారు రామారావు కుటుంబానికి అన్ని వేళల తమ శాఖ చేదోడువాదోడుగా ఉంటుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాజుపాలెం ఎస్ ఐ మాచవరం ఎస్సై బెల్లంకొండ ట్రైని ఎస్సై స్థానిక సిబ్బంది న్యూ చిట్యాల ఎంపీటీసీ అభ్యర్థి భూక్య శ్రావణి బాయి తదితరులు పాల్గొన్నారు

## 85శాతం హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి

కందుకూరు, మే 31(ప్రజాపాలన ప్రతినిధి ):పాదయాత్రలో, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 85శాతం హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారని స్థానిక ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. ఆదివారం జరగాల్సిన రెండేళ్ల పాలనా ఉత్సవాల సమావేశం సంపూర్ణ లాక్ డౌన్ కారణంగా సోమవారం కరోనా నిబంధనలు పాటిస్తూ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మహీధర్ రెడ్డి మాట్లాడుతూ, యే ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధిని ఏకకాలంలో చేస్తున్నారని ఆయన కొనియాడారు.



# మెజార్టీ నేతలకు కష్టమేనట

గుంటూరు, మే 31, :అక్కడ ఉన్నది జగన్. ఆయన తాడేపల్లి రాజ ప్రాసాదంలో ఉంటారు. ఆయనకు ఏమీ తెలియదు. మన పని మనదే అని వైసీపీలో ఎవరైనా అనుకుంటే మాత్రం తప్పులో కాలేసినట్లే. జగన్ రాజకీయం ఏంటో చంద్రబాబుకే అర్థం కావడంలేదు. మరి మిగిలిన వారికి అన్నీ తెలుసు అనుకుంటే బోల్తా కొట్టినట్లే కదా. వైసీపీ ఎమ్మెల్యేలు ఇప్పటికైతే రెండేళ్ల సీనియారిటీ సంపాదించారు. మరో మూడేళ్ళ పాటు పవర్ లో ఉంటారు. ఆ మీదట మళ్లీ టికెట్ వస్తుందా. ఎమ్మెల్యేలుగా నెగ్గుతారా. అంటే ఇదంతా డౌటేనట.జగన్ పుణ్యమాని ఎవరికీ తెలియని వారు, పెద్దగా జనాల్లో లేని వారు కూడా ఎమ్మెల్యేలుగా 2019 ఎన్నికలో గెలిచారు. వారిలో చాలా మంది మంత్రులుగా కూడా వెలుగుతున్నారు. అయితే ఇందులో ఎందరి సమర్థులు, మరెందరు మళ్ళీ పనికివస్తారు అన్న డేటా అయితే జగన్ దగ్గర పక్కాగా ఉందిట. పైగా ఎమ్మెల్యేలు ఎవరేం పని చేస్తున్నారు. వారు జనాలతో ఎలా కెనెక్ట్ అవుతున్నారు. పార్టీని ప్రభుత్వాని ఎలా ముందుకు తీసుకెళ్తున్నారు ఇవన్నీ కూడా జగన్ బాగా అధ్యాయనం చేయిస్తున్నారుట. ఏ మాత్రం పార్టీ లైన్ కి భిన్నంగా ఉన్నా కూడా వచ్చేసారి టికెట్ దక్కడం కష్టమే అంటున్నారు. అంటే పెద్ద కత్తెర పడిపోతుంది అన్న మాట.వైసీపీలో తాజాగా ఒక ప్రచారం అయితే సాగుతోంది. మరి ఇది అధినాయకత్వం హెచ్చరికగా ఉంటుందని లీక్ చేసిందా లేక మరోటా అన్నది తెలియదు కానీ ఒక విషయం మాత్రం చూస్తే మెజారిటీ సిట్టింగుల సీటు చిరిగిపోతోందట. వచ్చే ఎన్నికల్లో దాదాపుగా వందకు పైగా వైసీపీ ఎమ్మెల్యేలకు టికెట్ ఇవ్వడానికి జగన్ ససేమిరా అంటున్నారుట. రెండేళ్ల పెర్ఫార్మెన్స్ చూసే జగన్ ఈ నిర్ణయం తీసుకుంటే గట్టిగా అయిదేళ్ళూ పూర్తి అయితే 151 మందిలో ఎందరికి టికెట్లు దక్కుతాయి అన్నది పెద్ద డౌటే మరి అన్నది వైసీపీలో తాజాగా వినిపిస్తున్న మాటగా ఉంది.జగన్ వచ్చే ఎన్నికల్లో కొత్త వారితోనే జనాల్లోకి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారట. తనతో పాటు బాగా పనిచేసే వారికి, మరీ ముఖ్యులు అనుకున్న వారికి మాత్రమే టికెట్లు కన్ ఫర్మ్ అన్నది తేలుతున్న విషయం. మిగిలిన వారంతా పూర్తిగా ఆశలు వదిలేసుకోవాల్సిందేనట. అంటే వందకు పైగా ఎమ్మెల్యేలు టికెట్ దక్కక మాజీలుగానే ఉంటారు అన్న మాట. మరి ఒక విధంగా జగన్ చేయబోయేది దుస్సాహసం. ఆయన అది చేస్తారా. చేస్తే వీరంతా టీడీపీలోకి జంప్ అయితే అపుడు సీన్ ఏంటి అన్నది కూడా ఆలోచించాలి కదా. అయితే జగన్ ఆ బెంగేమీ పెట్టుకోవడవేం లేదుట. బాగా బ్యాడ్ గా ఉన్న వారినే తాను రిజెక్ట్ చేస్తారు కాబట్టి వారిని ఎవరి చేరదీసినా నిండా మునగడం ఖాయం. పైగా తన ఇమేజ్ తో మళ్ళీ కొత్తవారిని వెంటబెట్టుకుని ఫ్రెష్ లుక్ తో వెళ్తే జనావోదం కచ్చితంగా ఉంటుందని కూడా నమ్ముతున్నారుట. దీన్ని బట్టి చూడబోతే వన్ టైమ్ ఎమ్మెల్యేలుగానే చాలా మంది వైసీపీలో మిగలబోతున్నారు అన్న మాట.

## 335 బస్తాల పి.డి.యస్ రైస్ పట్టివేత



రేపల్లె, మే 31, ప్రజాపాలన ప్రతినిధి: రేపల్లె మండలం పెనుమూడి చెక్ పోస్ట్ దగ్గర అనుమతులు లేకుండా లారీలో తరలిస్తున్న 335 తెల్ల గోతములలో పి.డి.యస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పెనుమూడి చెక్ పోస్ట్ దగ్గర యస్.ఐ ఫిరోజ్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేయుచుండగా, రావిఅనంతవరం వైపు నుండి వస్తున్న ఏ.పి31టి.ఏ3336 అను లారీ డ్రైవర్ పోలీస్లను చూసి లారీని అపి అక్కడ నుండి పారిపోయినాడు. పోలీసులు లారీని తనిఖీ చేయగా లారీలో అక్రమంగా తరలిస్తున్న 335 తెల్ల గోతములలో పి.డి.యస్ రైస్ ని స్వాధీనపర్చుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్. ఐ ఫిరోజ్ తెలిపారు .

# హస్తిన సలహాదారులు ఇంటికేనా..?

విజయవాడ వే 31, :ఏపీ ప్రభుత్వానికి రాష్ట్రంలోనే కాకుండా ఢిల్లీలోనూ అనేక మంది సలహాదారులు ఉన్నారు. లెక్కకు మిక్కిలి గా సలహాదారులను పెంచిపోషిస్తున్న ప్రభుత్వంగా కూడా వైసీపీ ఆరోపణలు ఎదుర్కొంటోంది. అయితే.. ఇంత మంది సలహాదారులను పెట్టుకుని కూడా ఇటు రాష్ట్రంలోను, అటు కేంద్రంలోను ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. నిజానికి ప్రస్తుతం కరోనా సమయంలో ప్రజలకు ఎలాంటి సేవలు అందించాలి? ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఎలాంటి సంబంధ బాంధవ్యాలు ఉండాలి ? అనే విషయాలపై సలహాదారులు దృష్టి పెడుతున్నట్టు కనిపించడం లేదని వైసీపీలోనే పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ప్రధానంగా.. ఢిల్లీలో నలుగురు సలహాదారులు ఉన్నారు. దేవులపల్లి అమర్ సహా నలుగురు ఢిల్లీలో కార్యకలాపాలను చక్రదిద్దుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై జాతీయ మీడియాలో వ్యతిరేక వార్తలు రాయకుండా చూడాల్సిన అమర్ కానీ, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని కేంద్రం నుంచి అందాల్సిన సహాయం ఏపీకి సకాలంలో అందించే విషయంలోనూ ఈ సలహాదారులు ఎక్కడా చొరవ చూపించలేక పోతున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. ఈ విషయంలో వైసీపీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.అంతేకాదు.. ప్రస్తుతం ఏపీకి రెమ్‌డిసివర్ ఇంజన్లు సహా.. వ్యాక్సిన్‌లను కేంద్రమే ఇవ్వాల్సి ఉందని.. తమ చేతుల్లో ఏమీ లేదని కూడా ప్రభుత్వం చెబుతోంది. మరి ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు కేంద్రంతో నిరంతరం టచ్‌లో ఉండాల్సిన సలహాదారులు ఢిల్లీలో తమకు కేటాయించిన రూంలకే పరిమితమవుతున్నారనే వాదన బలంగా వినిపిస్తుండడం గమనార్హం. మరోవైపు ఒకరిద్దరే సలహాదారులు ఉన్న తెలంగాణకు కోరినన్న వ్యాక్సిన్‌లు లభిస్తుండగా.. ఏపీకి మాత్రం అలా లభించడం లేదు.మరి ఈ విషయంలోనూ సలహాదారులు ఎందుకు చొరవ తీసుకోవడం లేదనేది ప్రశ్న. నెలకు 4 లక్షల రూపాయల వేతనంతో సహా.. ఇతర అలవెన్సులు పొందుతున్నా.. పనిచేయడం లేదా? లేదా.. తాము సలహాలు ఇచ్చినా.. వైసీపీ సర్కారు తీసుకోదనే నిశ్చితాభిప్రాయంలో ఉన్నారా అనే సందేహాలు వ్యక్తమవుతుండడం గమనార్హం.

## మాజీ సర్పంచ్ కాల్వ రత్తయ్య మృతిపట్ల సంతాపం

### టిడిపి సీనియర్ నేత ముక్కపాటి లింగయ్య



కారంపూడి, వే 31, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా వ్యాధితో చికిత్స పొందుతూ గుంటూరు శ్రావణి హాస్పిటల్ లో మృతి చెందిన కారంపూడి పంచాయతీ మాజీ సర్పంచ్ కాల్వ రత్తయ్య అకాల మృతి పట్ల టిడిపి సీనియర్ నాయకులు ముక్కపాటి లింగయ్య సంతాపం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పని చేశారని పార్టీ సర్పంచ్ బరిలో నిలవగా గత పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసి విజయం సాధించారని ఆయన అన్నారు గ్రామ అభివృద్ధికి మాజీ సర్పంచ్ రత్తయ్య ఎనలేని కృషి చేశారని ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## 3వ సచివాలయ పరిధిలో 104 స్పెషల్ డే వైద్యసేవలు

వేటపాలెం, మే 31, ప్రజాపాలన ప్రతినిధి: వేటపాలెం 3వ సచివాలయ పరిధిలో డాక్టర్ రత్నకుమార్ సాల్మన్ అధ్వర్యంలో సోమవారం 104 వైద్యసేవలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 104 సర్వీస్ లెవల్ 2 గా మార్చి సచివాలయాల ద్వారా వైద్యాన్ని అందించడం జరుగుతుందని మన మండలంలో 18 సచివాలయాలకు వెళ్లి అక్కడి ప్రజలకు వైద్యసేవ అందిస్తూ గ్రామ వైద్యునిగా వైద్యం అందిస్తామన్నారు. సోమవారం వేటపాలెం 3వ సచివాలయ ఓరుగంటి రెడ్డి వీధిలోని ఓఆర్ఎస్ ఎంపిపి స్కూల్ వద్ద స్పెషల్ డే గా కేటాయించి ఉదయం 8 గంటల నుండి 4.30 వరకు ఓపి చూడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కె బేబి సుసన్న, డిఈఓ కృపాసాగర్, పైలెట్ ఆశీర్వాదం, ఆశావర్కర్ కస్తూరి,రజని,శారద తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కేది ఎలా..?

విజయవాడ, మే 31 :ఆంధ్రప్రదేశ్ లో కరోనా కేసుల సంఖ్య పెరుగుతుంది. ఖాజానా వెక్కిరిస్తుంది. లాక్ డౌన్ విధించకపోయినా ఈ రెండు నెలల్లో రాష్ట్ర ఆదాయం గణనీయంగా తగ్గే అవకాశాలు కన్పిస్తున్నాయి. మరో వైపు సంక్షేమ పథకాలకు నిధులను వెచ్చించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జగన్ కరోనా తొలిదశలో ప్రకటించిన విధానానికి ఈసారి స్వస్తి చెప్పినట్లే కనపడుతుంది. ఆర్థిక భారం ఎక్కువ కావడంతో కోవిడ్ బాధితులకు ఆర్థిక సాయం అందించలేకపోతున్నారు.కరోనా తొలిదశలో వచ్చినప్పుడు కరోనా బాధితులకు జగన్ రెండు వేల రూపాయల నగదును ఇచ్చారు. వారు కోలుకునేందుకు, పౌష్టికాహారం తీసుకునేందకు ఇది ఉపయోగపడుతుందని జగన్ ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ ఆర్థిక సాయాన్ని ప్రకటించి అప్పట్లో అందరి ప్రశంసలను అందుకున్నారు. కానీ ఈ సారి కేసులు సంఖ్య పెరుగుతోంది. రోజుకు పదివేలకు పైగా కేసులు నమోదవుతున్నాయి.కరోనా బాధితులు పెరుగుతున్న దశలో ఈ పథకం అమలు చేయడం జగన్ కు కష్టంగా మారింది. తొలిదశలోనే ఈ పథకాన్ని మధ్యలోనే నిలిపేశారు. పేదలకు ఈ పథకం ఉపయోగపడుతుందని జగన్ భావించినా అందరికీ వర్తింప చేయడతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తాయి. దీంతో ఈసారి ఈ విధానాన్ని అమలు చేసే ఆలోచనే జగన్ చేయడం లేదు. వీలయినంత త్వరగా వ్యాక్సినేషన్ పూర్తి చేయాలన్న ఉద్దేశ్యమే కన్పిస్తుంది.మరో మూడు నెలలు కరోనా సంక్షోభం తప్పదంటున్నారు. ఇది జగన్ సర్కార్ కు ఇబ్బంది కరంగా మారనుంది. ఉద్యోగుల జీతభత్యాలను సకాలంలో చెల్లించలేని పరిస్థితి. ఇప్పటికే శక్తికి మించిన అప్పులు చేసిన జగన్ కొత్త పథకాలకు ఫుల్ స్టాప్ పెట్టాలన్న యోచనలో ఉన్నారు. ఆర్థిక శాఖ కూడా జగన్ కు ఈ సూచన చేసినట్లు తెలిసింది. మొత్తం మీద ఏపీ ఖజానా వెక్కిరిస్తుండటంతో జగన్ కు భవిష్యత్ లో ఆర్థికంగా పెను ఇబ్బందులు తప్పవన్న హెచ్చరికలు విన్పిస్తున్నాయి..

# ప్రజా ముఖ్యమంత్రిగా రంగసామి

పుదచ్చేరి, మే 31, :అనుచరులు, సహచరులు, వంది మాగంధులు, అధికార దర్పం?. ఇదీ దేశంలో ముఖ్యమంత్రి పేరు చెప్పగానే మనకు కనవడే లక్షణాలు. అప్పటిదాకా సామన్యుడుగా ఉండే నాయకుడు సైతం అధికారం చేపట్టగానే ఒక్కసారి మారిపోతాడు. అతని వేషభాషల్లో మార్పు కనవడుతుంది. అతని వ్యవహారశైలిలో విస్పష్టమైన మార్పు కనపడుతుంది. తీరుతెన్నుల్లో తేడా కనవడుతుంది. అధికారం శాశ్వతమని భావిస్తుంటాడు. తనకు తిరుగులేదని, ఎదురు లేదని తలపోస్తుంటాడు. అందినకాడికి సంపద సమాకూర్చుకోవాలని ఆరాట పడుతుంటాడు. అందరినీ దూరం పెడుతుంటాడు. తన వారసులను తెరపైకి తెచ్చేందుకు, వారిని తీర్చిదిద్దేందుకు తపిస్తుంటాడు. రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమం అతనికి ద్వితీయ ప్రాధ్యాన్యాలుగా మారిపోతాయి. ఇందుకు భిన్నంగా ఎక్కడో ఒకరో ఇద్దరు ఉంటారు. వారిలో పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగసామి మొదటి వాడని చెప్పకతప్పదు. కేంద్రపాలిత ప్రాంతం అయిన పుదుచ్చేరి సీఎంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రంగసామి నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం. అవినీతికి హంగు ఆర్భాటాలకు ఆమడ దూరం. నిరంతరం ప్రజా సంక్షేమానికి పరితపిస్తుంటారు. వారి బాగోగులు తప్ప మరో ధ్యాస ఉండదు. అందుకే ఆయనను అక్కడి ప్రజలు'మక్కళ్ ముదల్వర్' (ప్రజా ముఖ్యమంత్రి) అని ఆప్యాయంగా పిలుచుకుంటారు. నాలుగోసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రంగసామి విలక్షణ నాయకుడు. ప్రజలు ఆయన్ను ఎప్పుడైనా ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా కలుసుకోవచ్చు. తమ సాధక బాధలను తెలియజేయవచ్చు. ఆయన అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారు. పుదుచ్చేరి వీధుల్లో రంగసామి ఓ సామాన్యుడిలా కాలినడకన సంచరిస్తుంటారు. రోడ్డు పక్కన దుకాణాల్లో తేనీరు సేవిస్తుంటారు. చిన్నారులతో సరదాగా మాట్లాడుతుంటారు. అంతేతప్ప వినుక్కోవడం, కోప్పడటం ఆయనకు తెలియని విద్య. ఒక సాధారణ వ్యక్తిగాతన సొంత మోటారు బైకుపై సచివాలయానికి వెళుతుంటారు. ఈ మంచి లక్షణాలే ఆయనను నాలుగోసారి సీఎం పీఠంపై కూర్చోబెట్టాయి.ఒకప్పటి కాంగ్రెస్ వాది అయిన రంగసామి ఆ పార్టీ ఒంటెత్తు పోకడలతో విసిగి ఆలిండియా ఎన్.ఆర్. కాంగ్రెస్ పేరుతో 2011లో సొంత పార్టీ స్థాపించారు. వరుసగా 1991, 1996, 2001, 2006, 2021ల్లో తట్టం చావడి నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2011, 2016ల్లో ఇందిరానగర్ నుంచి విజయం సాధించి శాసనసభలోకి అడుగుపెట్టారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో విద్య, వైద్య, సహకార శాఖల మంత్రిగా పనిచేశారు. ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి ప్రజలకు చేరువయ్యారు. బడి పిల్లలకు మధ్యాహ్న భోజనం, పేదలకు పింఛన్లు, వైద్య సౌకర్యం, ఉచిత విద్య వంటి కార్యక్రమాల ద్వారా పేద ప్రజల మనసుల్లో చోటు సంపాదించు కున్నారు. మొన్నటి ఎన్నికల్లో 16 సీట్లలో పోటీచేసిన రంగసామి పార్టీ 10 సీట్లలో విజయం సాధించిఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. 20.85 శాతం ఓట్లను సాధించింది. తట్టంచావడితో పాటు ఏపీలోని తూర్పు గోదావరి జిల్లా ముఖ్య పట్టణం కాకినాడ సమీపం లోని యానాం నుంచి కూడా రంగ సామి పోటీ చేశారు. తట్టంచావడిలో విజయ కేతనం ఎగురవేశారు. స్థానికంగా పట్టున్న మాజీ ఎమ్మెల్యే మల్లాడి క్రిష్ణారావు మద్దతుగా ప్రచారం చేసినప్పటికీ ఓడిపోయారు. ఆరుగురు ఎమ్మెల్యేలున్న భారతీయ జనతా పార్టీ మద్దతుతో రంగసామి సంకీర్ణ సర్కారును ఏర్పాటు చేశారు. అవివాహితుడైన ఆయన పరమ దైవభక్తుడు. రోజూ తన ఇంటి సమీపంలోని గుడికి వెళ్లి పూజలు చేస్తుంటారు. ప్రతి శనివారం ఈ ఆలయంలో పేదలకు అన్నదానం చేస్తుంటారు. భాజపా మద్దతుతో సర్కారు ఏర్పాటు చేసిన రంగసామికి భవిష్యత్తులో ఆ పార్టీ నుంచి ముప్పు లేకపోలేదన్నది రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## రెండేళ్ల తర్వాత చెక్కుచెదరని ఓటింగ్

తిరుపతి, మే 31, :దారిలో అయినా సరే ఎంత దూరమైనా నడవవచ్చు. అలాగే చీమలు దూరని చిట్టడవిలో సైతం దట్టమైన చీకటిలోనూ అడుగులు వేయవచ్చు. అయితే ఇవన్నీ చేయాలంటే కాలికి బలం ఉంటే మాత్రమే సరిపోదు, రేపటి మీద ఆశ ఉండాలి. ఎంత కష్టపడినా భవిష్యత్తు బాగుంటుంది అన్న భరోసా ఉండాలి. ఏపీలో విపక్షాలకు ఇపుడు అదే కరువు అయింది. జగన్ రెండేళ్ల పాలన పూర్తి అయినా విపక్ష శిబిరం నిండా నిరాశతో కొట్టుమిట్టాడుతోంది. వచ్చే ఎన్నికల్లో గెలుస్తాము అన్న ధీమా ఏ ఒక్క పార్టీకీ కొంచమైనా లేకుండా పోయింది.ఏపీలో ఈ రోజున ప్రతిపక్ష శిబిరంలో ఎవరికీ కూడా మిణుకుమిణుకుమనే చిన్నపాటి ఆశ కూడా లేదంటే నమ్మాల్సిందే. ముందుగా చెప్పుకుంటే బీజేపీకి సీన్ కాలిందనే అంటున్నారు. తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికల ఝలక్ ఆ పార్టీ ఎక్కడ ఉందో చెప్పేసింది. కాంగ్రెస్ మరింతగా కుదేల్ అయిపోయి ఇక ఆంధ్రా అన్న మాట నోట పలకడం కూడా వేస్ట్ అనుకుంటోంది. జనసేన విషయానికే వస్తే అక్కడంతా వన్ మ్యాన్ షోగా సినిమా నడుస్తోంది. ఒక విధంగా జనసేనాని పూర్తి అయోమయంలో పడిపోయారు అనే అంటున్నారు. ఉన్నంతలో తెలుగుదేశమే బహుమొనగత్తెగా కనిపిస్తోంది.సరే మేమే రేపటి రోజున అధికారంలోకి వస్తామని నిబ్బరంగా పసుపు పార్టీ చెప్పుకోవడానికి అవకాశమే లేదని అంటున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 38 శాతం ఓట్లు వస్తే రెండేళ్ల తరువాత జరిగిన తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికల్లో అది కాస్తా 32 శాతానికి పడిపోయింది. దాంతో మరో మూడేళ్ళ నాటికి ఎంతలా దిగనారిపోతామో తెలియదన్నదే తమ్ముళ్ళ బాధట. ఇక ప్రజా ఉద్యమాలు అంటున్నా అవేవీ ఫలితాన్ని ఇవ్వడంలేదు. మరో వైపు చూస్తే రెండేళ్ళ పాలన తరువాత కూడా వైసీపీ ఓటు బ్యాంక్ కనికందకుండా ఉండడమూ టీడీపీ శిబిరాన్ని తెగ కలత పెట్టేస్తోంది.సాధారణంగా ఏ ప్రభుత్వానికైనా రెండేళ్ళ తరువాత మెల్లగా ప్రజా వ్యతిరేకత రావడం ఖాయం. కానీ జగన్ సర్కార్ తీరు అందుకు విరుద్ధంగా ఉంది. జనాలు ఇప్పటికీ జై జగన్ అంటున్నారు. జగన్ కి చూస్తే పాలనానుభవం కొత్తం, ఒకరిద్దరు మంత్రులు తప్ప అంతా కొత్తవారే. పైగా జగన్ సైతం వన్ మ్యాన్ షో గానే కథ నడిపిస్తున్నారు. అయినా సరే వైసీపీని జనం మెచ్చుతున్నారు. పార్టీ కూడా అంతకంతకు పటిష్టం అవుతోంది. ఇదే తీరు కొనసాగితే మాత్రం వచ్చే ఎన్నికల్లో విపక్షానికి చుక్కలూ చిక్కులూ తప్పవనే విశ్లేషణలు ఉన్నాయి. ఒక్క చాన్స్ అంటూ గద్దెనెక్కిన జగన్ మరీ ఇంతలా పాతుకుపోతే ఏం చేయాలో తెలియక విపక్ష శిబిరం కకావికలే అవుతోంది.

# తేలని నీటి పంచాయతీ..!

హైదరాబాద్, మే 31, :రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలు ఏటేటా పెరుగుతూనే ఉన్నాయి. కృష్ణా నదిపై ఇప్పటికే లెక్కకు మించి ప్రాజెక్టులు, కాల్వల సామర్థ్యం పెంచుతున్న ఏపీ.. ఎక్కువ నీటిని తరలిస్తుందని తెలంగాణ వాదిస్తూనే ఉంది. కేటాయింపుల కంటే అధికంగా నీటిని తోడుకుంటున్న ఏపీ.. పలు అంశాల్లో తెలంగాణపైనే ఆరోపణలు చేస్తోంది. కొత్త జల సంవత్సరం మొదలుకానుంది. ఇప్పటికే రెండు రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపులపై నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా.. ఇంకా పెండింగ్ పెట్టారు. జూన్ 1 నుంచి కొత్త నీటి సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో నీటి లభ్యత అంచనా, కేటాయింపులు తదితర అంశాలన్నీ ఎటూ తేల్చలేదు. మరోవైపు మిగులు జలాలను ఎలా వినియోగించుకోవాలన్న అంశంపై గతేడాది నుంచీ చర్చ నడుస్తోంది. దీనిపై ప్రత్యేక కమిటీని నియమించినప్పటికీ సమస్య కొలిక్కి రాలేదు. దీన్ని తేల్చేందుకు బోర్డు నుంచి కూడా ప్రయత్నాలేమీ జరుగడం లేదనే ఆరోపణలు సైతం ఉన్నాయి. అదేవిధంగా కొత్త ప్రాజెక్టుల నిర్మాణంపై ఇరు రాష్ట్రాలు పరస్పరం ఫిర్యాదు చేసుకోవడంతో.. కేంద్రప్రభుత్వం డీపీఆర్‌లను సమర్పించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు సూచించింది.కానీ ఇప్పటికీ డీపీఆర్‌లు ఇవ్వడంలో రెండు రాష్ట్రాలు వెనకడుగు వేస్తూనే ఉన్నాయి. బ్రిజేష్ కుమార్?ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకూ 50 శాతం చొప్పున రెండు రాష్ట్రాలు నీటిని వినియోగించుకోవాలని తెలంగాణ కోరుతున్నా పరిగణలోకి తీసుకోవడం లేదు. అంతేకాకుండా ఒక సంవత్సరంలో కేటాయించిన నీటిని వినియోగించుకోని నేపథ్యంలో ఆ నీటిని వచ్చే ఏడాది వినియోగించుకునే అవకాశాలు పరిశీలించాలంటూ తెలంగాణ చెప్పుతున్నా ఏపీ మాత్రం ఒప్పుకోవడం లేదు. ఎందుకంటే ప్రతి ఏటా ఏపీ.. కేటాయించిన నీటి కంటే ఎక్కువ నీటిని వాడుకుంటుంది. కానీ తెలంగాణ మాత్రం కేటాయింపుల కంటే తక్కువ నీటిని వినియోగిస్తోంది. దీంతో ఇప్పటి వరకూ మన రాష్ట్రం పూర్తిస్థాయి కోటా వాడుకోలేదు. కృష్ణాబేసిన్‌లోని ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీ పరిధిలోకి తెచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం చెప్తున్నది. ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు జరిపాకే బోర్డు పరిధి నిర్ధారించాలని తెలంగాణ మొదటి నుంచీ వాదిస్తున్నది. దీనిపై బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు, అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో వాదనలు వినిపించింది. నీటి కేటాయింపులు జరుపకుండా పరిధి నిర్ణయించడం సరికాదని తెలిపింది. ప్రస్తుతమున్న 46:66 నిష్పత్తిని 50:50 నిష్పత్తికి మార్చాలని తెలంగాణ డిమాండ్ చేస్తున్నది. ఈ విషయాన్ని పలుమార్లు కేంద్రం, కేంద్ర జల్‌శక్తి శాఖ, కేఆర్‌ఎంబీకి స్పష్టంచేసింది. గతంలో ప్రధాని మోడీకి సీఎం కేసీఆర్ రాసిన లేఖలోనూ ఈ విషయాన్ని ప్రస్తావించారు. ఈ విజ్ఞప్తులను పక్కనబెడుతూ త్వరలో కేఆర్‌ఎంబీ పరిధిని నిర్ధారించనున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ అదనపు కార్యదర్శి రజత్‌కుమార్ నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో తాజాగా సమీక్షించారు. కేఆర్‌ఎంబీ పరిధిని నిర్ణయిస్తే జరిగే పరిణామాలపై చర్చించారు. ఒకవేళ కేంద్రం కేఆర్‌ఎంబీ పరిధిని నోటిఫై చేస్తే న్యాయ పోరాటం చేయాలని నిర్ణయించినట్టు సమాచారంమరోవైపు కృష్ణా బోర్డు వైఖరిపై రెండు రాష్ట్రాలు అయిష్టంగానే ఉన్నాయి. కేఈఆర్?ఎంబీ ఛైర్మన్‌ను మార్చాలంటూ ఏపీ ఏకంగా కేంద్రానికి లేఖ రాసింది. ఇటు తెలంగాణ కూడా బోర్డుపై గుర్రుగానే ఉంది. ఏపీకి న్యాయం చేస్తుందనే ఆరోపణలున్నాయి. ఏపీ అక్రమ ప్రాజెక్టులపై కేఆర్?ఎంబీ వత్తాసు పలుకుతుందని ఎప్పటి నుంచే ఆరోపిస్తోంది. అసలు కృష్ణా బోర్డు ఏం చేస్తుందనేది ఇప్పుడు తేల్చుకోవాల్సిన అంశంగా మారింది.ఇక ఏపీ కృష్ణా బోర్డు నిర్వహణకు నిధులివ్వమంటూ చేతులెత్తేస్తోంది. నిర్వహణ వ్యయాన్ని రెండు రాష్ట్రాలు భరించాల్సి ఉండగా.. తెలంగాణ ప్రతి ఏటా విడుదల చేస్తోంది. కానీ బోర్డు వైఖరి సరిగా లేదంటూ ఏపీ మాత్రం రెండేండ్ల నుంచి నిర్వహణ నిధులు ఆపేసింది. 2020?21లో రూ. 8.37 కోట్ల నిర్వహణ నిధులకు తెలంగాణ నుంచి రూ. 3.5 కోట్లు చెల్లించారు. కానీ ఏపీ ఇవ్వడం లేదు. అంతేకాదు.. రెండేండ్ల నుంచి నిర్వహణ నిధులు ఇవ్వడం లేదంటూ ఏపీకి కృష్ణా బోర్డు లేఖ పంపింది. ఇటీవల నిర్వహించాల్సిన సమావేశ ఎజెండాలో కూడా పొందుపర్చింది. 2021-22లో కేఈఆర్?ఎండీ నిర్వహణ వ్యయం రూ. 18 కోట్లుగా చూపించింది. ఇరు రాష్ట్రాలు రూ. 10 కోట్ల చొప్పున విడుదల చేయాలని పేర్కొంది. కానీ రెండు రాష్ట్రాలూ ఇంకా రూపాయి కూడా ఇవ్వడం లేదు. ఏపీ ఇవ్వడం లేదనే సాకుతో ఈసారి తెలంగాణ కూడా నిలిపివేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

## పోమ్మనకుండా పాగ పెడుతున్నారా

విజయవాడ, మే 31, :వైసీపీ అధినేత, సీఎం జగన్.. కేంద్రంలోని మోడీ సర్కారు విషయంలో చాలా క్లియర్‌గా ఉన్నారు. మరి మోడీ కూడా అలానే ఉన్నారా ? అనేది కీలక ప్రశ్న. ప్రత్యేక హోదా, పోలవరం నిధులు.. వెనుకబడిన జిల్లాలకు నిధులు వంటి విషయాలే కాకుండా.. గత ఏడాది లాక్‌డౌన్ కారణంగా తలెత్తిన ఆర్థిక నష్టాల నుంచి కూడా ఏపీని ఆదుకోవడంలో మోడీ సర్కారు ఒకింత విఫలమైంది. అయినా.. జగన్ 'ప్లీజ్.. ప్లీజ్" అంటున్నారే తప్ప.. యుద్ధానికి మాత్రం సిద్ధమవలేదు. పైగా ముఖ్యమంత్రులతో ప్రధాని సమీక్షలో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ప్రధాని మోడీపై అసంతృప్తి వ్యక్తం చేస్తే జగన్ ఆఘమేఘాల మీద మోడీకి మద్దతుగా హేమంత్‌ను తప్పుపట్టడం జాతీయంగా చర్చనీయాంశమైంది. మోడీకి జగన్ ఎంత సాగిలపడుతున్నాడో ? అన్న చర్చలు కూడా నడిచాయి.జగన్ తాను మోడీకి ఎంతో సపోర్టర్‌ను అన్నది పదే పదే చెప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఇప్పుడు వ్యాక్సిన్ విషయంలోను, నిధుల విషయంలోనూ కూడా మోడీ సర్కారు ఏపీకి సహకరించడం లేదు. కేంద్ర ప్రభుత్వం 18 నుంచి 45 మధ్య వయసు వారికి కూడా కొవిడ్ వ్యాక్సిన్ ప్రారంభించాలని ఏప్రిల్ 15వ తేదీన నిర్ణయించింది. దీనికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్రాలను ఆదేశించింది. దీంతోపాటు వ్యా క్సిన్ ఉత్పత్తి కంపెనీలతో సొంతంగా మాట్లాడుకోవాలని కూడా రాష్ట్రాలకు సూచించింది. ఏప్రిల్ 20 నుంచి 29వ తేదీ వరకూ వ్యాక్సిన్ కంపెనీలతో చర్చించుకుని, మే 1వ తేదీ నుంచి 'టీకా ఉత్సవ్' ప్రారంభించాలని కేంద్రం సూచించింది.కానీ, ఇంతలోనే మళ్లీ కేంద్రం ప్లేట్ ఫిరాయించి.. వ్యాక్సిన్‌ను తన అదుపులోకి తెచ్చుకుంది.

# చిరంజీవికి పొలిటికల్ ఆక్సిజన్



హైదరాబాద్, మే 31, :తొందర పడి ఒక కోయిల ముందే కూసింది అన్న మాటకు చిరంజీవినే ఉదాహరణగా చెప్పుకోవాలి. అటూ ఇటూ రెండు బలమైన పార్టీలు, యోధానుయోధులుగా వైఎస్సార్, చంద్రబాబు ఉన్నారు. మధ్యలో తెలంగాణా ఉద్యమాన్ని రగిలించిన కేసీయార్ ఉన్నారు. రాజకీయమంతా అస్తవ్యస్తంగా ఉన్న వేళ ప్రజారాజ్యం పేరిట చిరంజీవి 2008లో పొలిటికల్ అరంగేట్రం చేశారు. 2009 ఎన్నికలలో ఉమ్మడి ఏపీలోని 294 సీట్లకూ పోటీ పడి ఓడారు. అయితే నాడు 18 ఎమ్మెల్యే సీట్లు, 70 లక్షల దాకా ఓట్లు వచ్చాయి. కానీ రాంగ్ టైమ్ పాలిటిక్స్ వల్లనే చిరంజీవి టార్గెట్ ని రీచ్ కాలేదని అంతా అంటారుఇక దేశంలో కాంగ్రెస్ రెండవ సారి అధికారంలోకి వచ్చిన కాలమది. యూపీయే టైమ్ లో అనేక కుంభకోణాలు జరిగాయి. అదే కాంగ్రెస్ లో చేరి మంత్రి అయిన చిరంజీవికి కూడా ఆ బురద బాగా అంటుకుంది. దానికి తోడు అడ్డగోలుగా ఏపీ విభజనతో కాంగ్రెస్ మీద కోపం కాస్తా మెగాస్టార్ మీదకూ మళ్ళింది. పార్టీని అమ్మేశారని, పదవి కోసం అవినీతి కాంగ్రెస్ కి దాసోహం అయ్యారని కూడా నిందలు మోశారు. విభజనను వ్యతిరేకించిన ఆంధ్రులకూ అలా ఆయన చెడ్డ అయ్యారు. తెలంగాణా కోరుకున్న చోట కూడా ఏమీ కాకుండా పోయారు.మొత్తానికి విభజన తరువాత ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రాభవమూ తగ్గింది. అలాగే చిరంజీవి కూడా సైలెంట్ అయ్యారు. అది వ్యూహాత్మకమని ఇపుడు అర్ధమవుతోంది. చిరంజీవి 2017లో సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చారు. ఆయన సినీ జీవితం బాగానే సాగుతోంది. ఎక్కడ నుంచి అయితే ఇంత పేరు తెచ్చుకున్నారో మళ్లీ అక్కడికే చేరి చిరంజీవి అందరివాడు అనిపించు కుంటున్నారు. ఆయన సేవా కార్యక్రమాలను కూడా మళ్లీ మొదలుపెట్టారు. గతంలో రాజకీయాల్లోకి రావడానికి ఉపయోగపడిన బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్ వంటి వాటికి తోడుగా కరోనా వేళ ఆక్సిజన్ బ్యాంకులతో చిరంజీవి మళ్ళీ తెలుగు జనాల మన్ననలు అందుకుంటున్నారు. ఆయన మీద ఉన్న నెగిటివిటీ మెల్లగా తగ్గిపోతోంది. ఆయన లోపలి మనిషిని జనాలు అర్ధం చేసుకుంటున్నారు అనే చెప్పాలి.సినిమాల్లో ఉన్నట్లుగానే రాజకీయాల్లో కూడా సెకండ్ ఇన్నింగ్స్ ఉంటాయి. ఎందుకంటే అక్కడా ఇక్కడా ఉండేది ప్రజలే కాబట్టి. వారికి ఒకనాటి కోపాలు మరోనాడు అలాగే ఉండాలన్న రూల్ ఏమీ లేదు. అలా అయితే ఓడిన పార్టీలు ఎప్పటికీ గెలవవు కూడా. ఇదిలా ఉంటే చిరంజీవి మళ్ళీ ప్రజా సేవా కార్యక్రమాల్లో చురుకుగా మారుతున్నారు. ఆయనకు అపరిమితమైన జనాదరణ ఉంది. పైగా బలమైన సామాజికవర్గం దన్ను ఉంది. ఏపీ రాజకీయాల్లో సీఎం సీటు కోసం ఒక వర్గం కన్ను కూడా ఉంది. దీంతో అన్నీ కలసి వస్తే చిరంజీవి 2024 ఎన్నికలకు ముందు మళ్ళీ ఫేస్ టర్నింగ్ ఇచ్చుకుంటారా అన్న చర్చ అయితే వస్తోంది. దేశంలో కాంగ్రెస్ రాజకీయం కూడా మారుతోంది. ఆ పార్టీకి ఆదరణ కనుక పెరిగితే దాని ప్రభావం ఏపీ మీద కూడా ఉంటుంది. అపుడు కాంగ్రెస్ ని జనంలోకి తీసుకుపోవడానికి మెగాస్టార్ లాంటి విశేష ప్రజాకర్షణ కలిగిన నేత అవసరం తప్పనిసరిగా ఉంటుంది. మొత్తానికి చిరంజీవి పొలిటికల్ కెరీర్ కి ఆక్సిజన్ లా ఆయన సేవా కార్యక్రమాలు మారుతున్నాయని అంటున్నారు.

# బాబుకు వరుస పెట్టి గుడ్ న్యూస్ లు



విజయవాడ, మే 31, :చంద్రబాబు అంటేనే అదృష్టానికి మారు పేరుగా చెప్పుకోవాలి. ఎటువంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా రాజకీయాల్లోకి వచ్చి సుమారుగా పద్నాలుగేళ్ళ పాటు ముఖ్యమంత్రిగా పనిచేయడం అంటే మామూలు విషయం కాదు. ఎంతో ప్రజాదరణ ఉన్న టంగుటూరి ప్రకాశం, ఎన్టీయార్, వైఎస్సార్ లాంటి వారు అతి తక్కువ కాలమే ముఖ్యమంత్రులుగా పనిచేశారు. మరి ఈ పోలికను చూసుకున్నపుడు చంద్రబాబుకు దేవుడు ఏదో వరమే ఇచ్చి ఉంటారని అనిపిస్తుంది. సరే నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో చంద్రబాబు ఇంకా నాటౌట్ అంటున్నారు. చాన్స్ వస్తే మళ్ళీ సీఎం కావాలని, ఇంకా అదృష్టం నెత్తిన పాలు పోస్తే నేరుగా ప్రధాని కావాలన్న బోలేడు ఆశలు బాబులో ఉన్నాయి మరి.ఈ మధ్య కొన్ని కేసులు ఇబ్బంది పెడతాయని ఆయన ప్రత్యర్ధులు బాగా ఆశపడ్డారు. ఆరు నెలల మించి ఏ కేసులో కూడా స్టేలు ఉండకూడదు అన్న సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు అపుడెపుడో లక్ష్మీపార్వతి చంద్రబాబు మీద వేసిన కేసు బయటపడింది. బాబు ఆదాయాన్ని మించి ఆస్తులు కూడబెట్టారు అంటూ ఆమె 2005లో వేసిన కేసు మళ్ళీ ఏసీబీ కోర్టులో విచారణకు వస్తే ఏదో జరిగిపోతుంది అని అంతా అనుకున్నారు. ఎందుకంటే ఆమె ఇపుడు అధికార వైసీపీలో కీలక హోదాలో ఉన్నారు. కానీ ఈ కేసులో సరైన ఆధారాలు సమర్పించలేదని కోర్టు కొట్టేసింది. మొత్తానికి ఇక్కడ కూడా చంద్రబాబుకి గుడ్ న్యూసే వచ్చింది.ఇక అతి కీలకమైన కేసు మరోటి ఉంది. అదే ఓటుకు నోటు కేసు. ఈ కేసు వల్లనే చంద్రబాబు జాతకంతో పాటు ఏపీ జాతకం కూడా రివర్స్ గేర్ లోకి వెళ్ళిందని ఇప్పటికీ చెబుతారు. ఈ కేసులో బ్రహ్మదేవుడు కూడా మిమ్మల్ని కాపాడలేరు బాబూ అంటూ 2015లో ఒక అర్ధరాత్రి వేళ హడావుడిగా మీడియా మీటింగ్ పెట్టి మరీ కేసీయార్ గర్జించారు. కానీ ఆరేళ్ళుగా ఎలాంటి కదలికా లేని ఆ కేసు తాజాగా విచారణకు నోచుకుంది. ఇక ఈడీ కూడా రంగ ప్రవేశం చేసింది. దాంతో బ్రీఫ్డ్ మీ అన్న బాబుని మీద కూడా చార్జిషీట్ వేస్తారని అంతా ఊహించారు. చిత్రంగా రేవంత్ రెడ్డి ఈ కేసులో ఏ వన్ ముద్దాయి గా ఉన్నారు. మిగిలిన వారి పేర్లు ఉన్నాయి తప్ప చంద్రబాబు ప్రసక్తి ఎక్కడా లేదు. దీంతో టీడీపీ శ్రేణులు పండుగనే చేసుకుంటున్నాయి. చంద్రబాబు మీద ప్రత్యర్థులు ఎన్ని అనుకున్నా అనుకోవచ్చు కానీ. ఆయన్ని ఈ రోజుకు ఎవరూ కోర్టు మెట్లు ఎక్కించలేకపోయారు. ఇది కఠిన వాస్తవం. ఆయన మీద 18 కేసుల్లో స్టేలు ఉన్నాయని అంటారు. కానీ స్టేలు వేకేట్ అయిన కేసుల్లో కూడా ఆయన తప్పుని నిరూపించలేకపోతున్నారు. చంద్రబాబు వ్యవస్థలను మ్యానేజ్ చేస్తాడని ఆడిపోసుకోవడమే తప్ప ఆయన్ని ఏమీ అనలేకపోతున్నారు ప్రత్యర్ధులు. మొత్తం మీద చూసుకుంటే చంద్రబాబు అత్యధిక కాలం సీఎం గా పనిచేశారు. ఆయన టైమ్ లో ఎన్నో ఆరోపణలు వచ్చాయి. అలాగే రెండెకరాల ఆసామి నుంచి వేల కోట్లకు అధిపతిగా బాబు మారారు అని ప్రత్యర్ధులు అంటారు. ఎన్ని మాటలన్నా కూడా బాబు మాత్రం కడిగిన ముత్యంగానే ఉన్నారు. మరి ఆయన సామర్థ్యానికి ఇంతకంటే రుజువు ఏం కావాలి.



## ఈ టైమ్‌లో డీ గ్లామర్ ప్రయోగం అవసరమా అమ్మడు?



టాలీవుడ్ సీనియర్ హీరోయిన్స్ మిల్కీ బ్యూటీ తమన్నా.. సమంతలు లేడీ ఓరియంటెడ్ మూవీస్ తో ప్రేక్షకులను అలరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలోనే చందమామ స్టార్ కాజల్ అగర్వాల్ కూడా లేడీ ఓరియంటెడ్ మూవీకి సిద్దం అవుతున్నట్లుగా తెలుస్తోంది. పెళ్లి చేసుకున్న తర్వాత కాజల్ అగర్వాల్ సినిమాల ఎంపిక విషయంలో కాస్త పద్దతి మార్చుకున్నట్లుగా ఆమధ్య మార్పులు వచ్చాయి. అనుకున్నట్లుగానే కాజల్ ఒక లేడీ ఓరియంటెడ్ సినిమాకు ఓకే చెప్పిందని త్వరలోనే ఆ సినిమా పట్టాలెక్కబోతుందనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. జయశంకర్ దర్శకత్వంలో రూపొందబోతున్న లేడీ ఓరియంటెడ్ సినిమాతో కాజల్ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇండస్ట్రీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో డీ గ్లామర్ గా కాజల్ కనిపించబోతుందట. ఇప్పటి వరకు కాజల్ కనిపించనంత డీ గ్లామర్ గా దర్శకుడు జయశంకర్ చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. కాజల్ ప్రస్తుతం ఆచార్య సినిమాతో పాటు మరి కొన్ని సినిమాల్లో కూడా నటిస్తోంది. ఈ సమయంలోనే ఈమె డీ గ్లామర్ రోల్స్ వంటి ప్రయోగం చేయడం ఎంత వరకు సబబు అంటూ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. టాలీవుడ్ ప్రేక్షకులు హీరోయిన్స్‌ను డీ గ్లామర్‌గా అస్సలు కోరుకోరు. అభిమానులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు కూడా కాజల్ నిర్ణయం పట్ల కాస్త అసంతృప్తిగానే ఉన్నారు. ఈ సమయంలో డీ గ్లామర్ గా నటిస్తే ముందు ముందు ఆఫర్లు అఆంటివే వస్తాయని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సినిమా కు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. పెళ్లి తర్వాత కూడా కాజల్ వరుసగా సినిమాలు చేసేందుకు ఆసక్తిగా ఉన్నా వస్తున్న ఆఫర్లు అరకొరగానే ఉన్నాయి అనేది ఇండస్ట్రీలోని ఒకవర్గం వారి వాదన.

## ప్రభాస్ ఫ్యూచర్ ప్రాజెక్ట్స్‌పై రోజుకో పుకారు..!



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ వరుసగా పలు పాన్ ఇండియన్ సినిమాలు లైన్‌లో పెడుతూ బిజీగా గడుపుతున్నారు. ఇప్పటికే 'రాధే శ్యామ్' చిత్రాన్ని ఫైనల్ స్టేజ్ కి తీసుకొచ్చిన ప్రభాస్.. 'సలార్' 'ఆదిపురుష్' సినిమాల షూటింగ్స్ చేస్తున్నారు. ఇదే క్రమంలో నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ఓ పాన్ వరల్డ్ మూవీ ప్లాన్ చేసుకున్నారు. ఇలా భారీ ప్రాజెక్ట్స్ లో నటిస్తున్న ప్రభాస్ ఫ్యూచర్ ప్రాజెక్ట్స్ గురించి రోజుకో రూమర్ వినిపిస్తూనే ఉంది. తాజాగా దర్శకధీరుడు రాజమౌళి - ప్రభాస్ కాంబినేషన్లో మరో సినిమా రానుందని ఓ న్యూస్ చక్కర్లు కొడుతోంది. 'ఛత్రపతి' సినిమా కోసం కలిసిన జక్కన్న - ప్రభాస్.. 'బాహుబలి' సినిమాతో తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పారు. దీంతో వీళ్ళ కాంబోకు ఏర్పడిన క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ నేపథ్యంలో వీరిద్దరూ మళ్ళీ కలవబోతున్నారని అంటున్నారు. ప్రస్తుతం 'ఆర్.ఆర్.ఆర్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న రాజమౌళి.. తదుపరి సినిమా సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేయనున్నారు. అయితే మహేష్ సినిమా తర్వాత ప్రభాస్ తో సినిమా చేస్తారని టాక్. అలానే డార్లింగ్ తో 'సలార్' సినిమా చేస్తున్న 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ కూడా ఆయనతో మరో సినిమా చేయనున్నాడని అంటున్నారు. ఎన్టీఆర్ తో సినిమా కంప్లీట్ అయిన తరువాత ప్రభాస్ సినిమా గురించి ప్రశాంత్ ఆలోచిస్తారని టాక్ నడుస్తోంది. ఇదిలా వుంటే 'ఆదిపురుష్' సినిమాతో బాలీవుడ్ లో అడుగుపెడుతున్న ప్రభాస్.. మరో స్ట్రెయిట్ హిందీ మూవీ చేయనున్నాడట. బాలీవుడ్ యాక్షన్ చిత్రాల స్పెషలిస్ట్ సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఓ సినిమా ఉందని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి.

ఇందులో ప్రభాస్ ఒక 'రా ఏజెంట్' గా కనిపించనున్నాడని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇలా ప్రభాస్ తదుపరి సినిమాల గురించి రోజుకో రూమర్ వస్తూనే ఉంది. ప్రస్తుతానికైతే ఇందులో ఏ ఒక్క దానిపై కూడా క్లారిటీ లేదు. మరి ఇవన్నీ పుకార్లు మాత్రమేనా లేక నిజమవుతాయా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

## సుక్కు క్రేజ్‌తో అక్కడ 'పుష్ప' కుమ్మేశాడు



సుకుమార్ సినిమాలకు ఓవర్సీస్ లో మంచి మార్కెట్ ఉంటుంది. అక్కడ ఇప్పటి వరకు సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ప్రతి ఒక్క సినిమా కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. వరుసగా ఓవర్సీస్ లో రికార్డు స్థాయి వసూళ్లను దక్కించుకున్న సుకుమార్ ప్రస్తుతం 'పుష్ప' సినిమా ను తెరకెక్కిస్తున్న విషయం తెల్సిందే. అల్లు అర్జున్ తో ఈయన తీస్తున్న సినిమా ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రెండు పార్ట్ లుగా ఈ సినిమా విడుదల కాబోతున్న విషయం తెల్సిందే. మొదటి పార్ట్ చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. కరోనా సెకండ్ వేవ్ కారణంగా షూటింగ్ తాత్కాలికంగా నిలిపి వేయడం జరిగింది. పుష్ప సినిమాకు ముందు రంగస్థలం సినిమాతో ఓవర్సీస్ లో భారీ వసూళ్లను నమోదు చేసిన సుకుమార్ పుష్ప సినిమా పై భారీ అంచనాలు కలిగేలా చేశాడు. దాంతో ప్రముఖ ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ భారీ మొత్తంలో అడ్వాన్స్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. పెద్ద మొత్తంలో ఈ ఒప్పందం జరిగినట్లుగా తెలుస్తోంది. అల్లు అర్జున్ కెరీర్ లోనే ఇది టాప్ గా చెబుతున్నారు. సుకుమార్ తో పాటు అల్లు అర్జున్ కు కూడా ఓవర్సీస్ లో మంచి మార్కెట్ ఉంది. కనుక మైత్రి మూవీస్ వారికి ఓవర్సీస్ రైట్స్ ద్వారా పంట పండినట్లయ్యింది. పుష్ప సినిమా లో బన్నీకి జోడీగా రష్మిక మందన్నా నటిస్తుండగా కీలక పాత్రలో ఫాహాద్ ఫాజిల్ నటిస్తున్న విషయం తెల్సిందే. ఇంకా బాలీవుడ్ స్టార్స్ పలువురు కూడా ఈ పాన్ ఇండియా మూవీలో కనిపించబోతున్నారు. హిందీ డబ్బింగ్ రైట్స్ కు కూడా మంచి క్రేజ్ ఉంది. కనుక ఓవర్సీస్ లో కూడా హిందీ డబ్బింగ్ వర్షన్ కు మంచి వసూళ్లు నమోదు అయ్యే అవకాశం ఉంది. కనుక ఓవర్సీస్ రైట్స్ ను రికార్డు రేటుకు బయ్యర్లు కొనుగోలు చేశారని తెలుస్తోంది.

## దీపావళి బరిలో స్టార్ వార్ జరుగనుందా?



టాలీవుడ్ హీరోల్లో సంక్రాంతి సెంటిమెంట్ ఎక్కువగా కనిపిస్తుంది. సాధ్యమైనంతవరకూ తమ సినిమాలను 'సంక్రాంతి' బరిలో నిలపాలని హీరోలు ఉత్సాహం చూపుతుంటారు. సంక్రాంతి బరిలో నిలిచి హిట్ కొట్టడటం అనేది ఎక్కువ సంతృప్తిని ఇస్తుందని అంటూ ఉంటారు. ఇక కోలీవుడ్ హీరోల విషయానికి వస్తే వారు 'దీపావళి' పండుగపై ఎక్కువ దృష్టి పెడతారు. దీపావళి కానుకగా తమ సినిమా ప్రేక్షకుల ముందుకు వెళ్లాలనే ఉద్దేశంతో ఉంటారు. అభిమానులంతా కూడా ఈ విషయంలో మరింత ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు. రజనీకాంత్ తాజా చిత్రంగా 'అన్నాత్తే' రూపొందుతున్న సంగతి తెలిసిందే. శివ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో యాక్షన్ .. ఎమోషన్ పుష్కలంగా ఉండనున్నాయి. నయనతార .. ఖుష్బూ .. మీనా .. కీర్తి సురేశ్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలవనున్నారు. దీపావళి సందర్భంగా నవంబర్ 4వ తేదీన ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేయనున్నారు. రజనీ అభిమానులంతా కూడా ఈ సినిమా కోసం వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టడం ఖాయమనే నమ్మకంతో ఉన్నారు. ఇక ఇదే సమయంలో ఒక వైపున అజిత్ సినిమా 'వాలిమై' .. మరో వైపున విజయ్ 65వ సినిమా రూపొందుతున్నాయి. ఈ ఇద్దరికీ కూడా తమిళనాట విపరీతమైన మాస్ ఇమేజ్ ఉండటం విశేషం. హెచ్. వినోద్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'వాలిమై'లో హుమా ఖురేషి కథానాయికగా నటిస్తుండగా ప్రతినాయకుడిగా కార్తికేయ కనిపించనున్నాడు. విజయ్ సినిమాకి నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తుండగా కథానాయికగా పూజా హెగ్డే అలరించనుంది. ఈ రెండు సినిమాలను కూడా దీపావళికి రిలీజ్ చేయాలనే ఆలోచనలోనే ఉన్నారు. అందువలన ఈ సారి కోలీవుడ్ లో స్టార్ వార్ తప్పదేమోనని చెప్పుకుంటున్నారు.






## మూడో సినిమా పనుల్లో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ..?



సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ ఓ వైపు హీరోగా ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే.. మరోవైపు నిర్మాతగా మారి సినిమాలు రూపొందిస్తున్నాడు. న్యూ టాలెంట్ ని ఎంకరేజ్ చేస్తూ చిన్న మీడియం బడ్జెట్‌లో సినిమాలు తీయాలనే ఆలోచనతో 'కింగ్ ఆఫ్ ది హిల్' అనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేశాడు. విజయ్ తండ్రి గోవర్ధన్ రావు దేవరకొండ దీని వ్యవహారాలు చూసుకుంటున్నారు. అయితే ఈ బ్యానర్ లో డైరెక్టర్ తరుణ్ భాస్కర్ ని హీరోగా పరిచయం చేస్తూ చేసిన 'మీకు మాత్రమే చెప్తా' సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. ఈ క్రమంలో విజయ్ తన బ్యానర్ లో రెండో చిత్రంగా తమ్ముడు ఆనంద్ దేవరకొండ హీరోగా 'పుష్పక విమానం' అనే కామెడీ ఎంటర్టైనర్ ని నిర్మిస్తున్నాడు. కొత్త దర్శకుడు దామోదర తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో టాంగా ప్రొడక్షన్స్ వారు కూడా నిర్మాణ భాగస్వాములుగా ఉన్నారు. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అయితే తాజాగా సినీ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం విజయ్ దేవరకొండ ఇప్పుడు తన బ్యానర్ లో మూడో సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడని తెలుస్తోంది. పృథ్వీ సేనారెడ్డి అనే కొత్త దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేస్తూ విజయ్ ఓ సినిమా చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాతో కొందరు నూతన నటీనటులను ఇంట్రడ్యూస్ చేయాలని చూస్తున్నారట. కరోనా పరిస్థితులు చక్కబడిన తర్వాత ఈ ప్రాజెక్ట్ గురించి అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. ఇకపోతే విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'లైగర్' అనే సినిమాలో నటిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రానికి పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్నారు.

## యూట్యూబ్ సిరీస్ ల ధాటికి తట్టుకోలేకపోతున్న ఓటీటీ వెబ్ సిరీసులు..!

కరోనా పరిస్థితుల నేపథ్యంలో ఇంటికే పరిమితమైన జనాలు.. వినోదం కోసం ఎప్పటికప్పుడు ఫ్రెష్ కంటెంట్ ని కోరుకుంటున్నారు. థియేటర్స్ క్లోజ్ అవడంతో టీవీల్లో వచ్చే సినిమాలు - సీరియల్స్ తో పాటుగా.. ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్స్ లో వచ్చే సరికొత్త కంటెంట్ ని ఆదరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓటీటీలన్నీ వెబ్ సిరీస్ లు - ఒరిజినల్ సినిమాలతో ఆడియన్స్ ని అట్రాక్ట్ చేయాలని చూస్తున్నాయి. అయితే ఇప్పుడు ఓటీటీ వెబ్ సిరీస్ లకు ధీటుగా యూట్యూబ్ సిరీసులు కూడా క్రేజ్ తెచ్చుకోవడం గమనార్హం. ఒకప్పుడు యూట్యూబ్ అంటే పాత సినిమాలు - వీడియో సాంగ్స్ - షార్ట్ ఫిల్మ్స్ వంటివి చూడటానికి ప్రేక్షకులు ఆసక్తి కనబరిచేవారు. కానీ ఇప్పుడు వెబ్ సిరీస్ లకు పోటీగా యూట్యూబ్ లో కూడా రకరకాల జోనర్ సిరీస్ లు అందుబాటులోకి వస్తున్నాయి. మినిమమ్ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఈ యూట్యూబ్ సిరీస్ లు మిలియన్ల కొద్ది వ్యూస్ రాబడుతున్నాయి. సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంటున్న ఈ సిరీస్ లు.. దీనికి తగ్గట్లుగానే రెవెన్యూ కూడా రాబడుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా యూట్యూబ్ సిరీస్ లలో వర్క్ చేసే టెక్నిషియన్స్ కు.. అందులో నటించే నటీనటులకు సినిమా అవకాశాలు కూడా వస్తున్నాయి. ఇదిలాఉంటే ఓటీటీలలో విడుదలవుతున్న వెబ్ సిరీస్ లలో సినిమాలకి పని చేసే నటీనటులే ఉంటున్నారు. దీని వల్ల జనాలకి ఫ్రెష్ ఫీల్ కలగడం లేదని తెలుస్తోంది. అందుకే రొమాన్స్ - హ్యూమర్ తది తర అంశాలతో రూపొందించిన కొన్ని యూట్యూబ్ సిరీస్ లు.. ఓటీటీలలో వచ్చే వెబ్ కంటెంట్ కంటే ఫుల్ క్రేజ్ తెచ్చుకుంటున్నాయి. ప్రస్తుతానికైతే తెలుగు వెబ్‌సిరీస్ సెగ్మెంట్ లో యూట్యూబ్ దే పైచేయిగా ఉంది. దీనిని బట్టి చూస్తే యూట్యూబ్ సిరీస్ ల ధాటికి ఓటీటీ వెబ్ సిరీస్ లు తట్టుకోలేకపోతున్నాయని చెప్పవచ్చు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com